# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

గురువారం । 18 । జులై । 2024 పేజీలు: 11


# సవార్లెత్తిన సారు

**మహనీయుల త్యాగఫలమే మొహరం.. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన ముస్లిం సోదరులు..**



చండూరు, జులై 17(ప్రజా జ్యోతి): నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం లో ని చండూరు మండలం ఇడికుడ గ్రామంలో మొహర్రం పండుగ ఘనంగా నిర్వహించారు వేడుకల్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లిం సోదరులు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే పిర్లకు సారె, దట్టి సమర్పించారు. ముస్లిం సోదరులతో కలిసి సవారీలను (పీర్లు )ఎత్తుకొని సందడి చేశారు. అనంతరం ముస్లిం సోదరులతో సవార్లతో భక్తులతో సందడి చేసి దేవుని ఆశీర్వాదం పొందారు. ఇట్టి కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు..



## 18న రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణమాఫీ పొందిన రైతులతో

# రైతు వేదికలలో సంబరాలు

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

నల్లగొండ జులై 17(ప్రజాజ్యోతి): రైతు రుణమాఫీలో భాగంగా ఈనెల 18న రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణమాఫీ పొందిన రైతులతో రైతు వేదికలలో సంబరాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ విషయమై బుధవారం అయిన జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్, మండల వ్యవసాయ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల రూపాయల లోపు రుణాలు ఉన్న రైతులకు రుణమాఫీ ప్రకటించిందని, ఇందులో భాగంగా గురువారం లక్ష రూపాయల లోపు రుణాలున్న రైతుల రుణమాఫీ చేయడం జరుగుతున్నదని, ఇందుకు సంబంధించి రైతుల వివరాలన్నీ వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్లకు పంపించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు రుణమాఫీ పొందిన రైతులు గురువారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సంబంధిత రైతు వేదికల వద్దకు ర్యాలీలు, డప్పుల తో చేరుకుంటారని అనంతరం సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రుణమాఫీ పొందిన రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేరుగా మాట్లాడనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందుకుగాను జిల్లాలోని అన్ని రైతు వేదికల వద్ద అవసరమైన ఎల్ఈడి స్క్రీన్లు, ఇతర ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలలో సంబంధిత ఎమ్మెల్యేలు పాల్గొంటారని, నల్గొండ అసెంబ్లీకి సంబంధించి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఎంపీలు,ఇతర ప్రజాప్రతినిధులు నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే సంబరాలకు హాజరుకానున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు రైతులు ర్యాలీగా ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్ కి చేరుకుంటారని ,అనంతరం సాయంత్రము 4 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కొద్దిమంది రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడానున్నట్లు ఆయన తెలిపారు.జిల్లా లోని అన్ని రైతు వేదికల తో పాటు, ఎం ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్లో సైతం తగు ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆయన వ్యవసాయ శాఖ జిల్లా అధికారిని ఆదేశించారు. ప్రతి మండలం నుండి సుమారు 200 మంది రైతులు రైతు వేదికల వద్ద సంబరాలలో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, మండలాల వ్యవసాయ అధికారులు ఈ టెలి కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.


# అక్రమ గంజాయి రవాణా చేస్తున్న నిందితుల అరెస్ట్

**డి.ఎస్.పి శివరాం రెడ్డి**



నల్లగొండ జులై 17, ( ప్రజా జ్యోతి): తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ లో డ్రగ్స్ నిర్మూలన నిమిత్తం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తు తరుణంలో ఇద్దరు మగ వ్యక్తులు, ఒక ఆడమనిషి అరెస్ట్ చేసి వీరి వద్ద నుండి సుమారు 18,45,625 రూపాయల విలువ గల 89 ప్యాకెట్లలో 73.825 కేజీల గంజాయి,5 సెల్ ఫోన్ లు, హుందాయి వర్న కారుస్వాదీనం. నిందితుల వివరాలు. ఎ-1.అశోక్ కుమార్ తండ్రి జై రామ్ సింగ్, వయస్సు 58 సం,,లు, కులం గుజ్జర్, వృత్తి ట్యాక్సీ కారు డ్రైవరు, నివాసం ఇ.నెం .74, గమ్మ-2, గ్రేటర్ నోయిడా, గౌతం బుద్ధ్ నగర్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం ఎ-2.దీపు కుమార్ ,వాసు ప్రజాపతి తండ్రి రూప సింగ్, వయస్సు 21 సం,,లు, కులం కుమ్మరి, వృత్తి టైల్స్ వర్కర్, నివాసం గంగ మందిర్ దగ్గర, హర్తల, సొనకపూర్, పిలి కోతి, మొరదాబాద్, ఉత్తర ప్రదేశ్

..మిగతా 2లో



# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావడం ఖాయం

**- కొలను శ్రీనివాస్ రెడ్డి**



చౌటుప్పల్ జులై 17( ప్రజా జ్యోతి ) మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి త్వరలోనే మంత్రి పదవి రావడం ఖాయమని మండల కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం శ్రీ ఆదిమహా విష్ణు దేవాలయానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బుధవారం విచ్చేశారు. పుష్పగుచ్చం అందజేశారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. తొలి ఏకాదశి పురస్కరించుకొని ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొలను శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని ఆకాంక్షించారు. రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి చేపడితే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి, గుర్రం కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ గంజాయి రవాణా చేస్తున్న నిందితుల అరెస్ట్




**మొదటి పేజీ తరువాయి...**

రాష్ట్రం ఎ.3.సుష్మా రాయ్ భర్త ఆశిష్ బసర తండ్రి శంబు రాయ్, వయస్సు 33 సం,,లు, కులం బంగాలి, వృత్తి కూలి, నివాసం లక్ష్మీ నగర్, మండవళి నంబర్ -3, ఢిల్లీ ఎ-4.ప్రేమ సింగ్ తండ్రి శయోనాథ్ సింగ్ వయస్సు 35 సం,,లు నివాసం కుచవలి, మొరదాబాద్, ఉత్తరప్రదేశ్ (పరారీలో) ఎ-5.సుశాంత్ బడాయి తండ్రి రాబిన్ బడాయి, వయస్సు 40 సం,,లు, నివాసం బెజంగివాడ, కలిమెల, మల్కాన్గిరి, ఒడిస్సా రాష్ట్రం పరారీలో

తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ లో డ్రగ్స్ నిర్మూలన నిమిత్తం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తు తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడానికి ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందులో బాగంగా నల్లగొండ జిల్లాలో ఎస్పి శరత్ చంద్ర పవార్ డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడంలో బాగంగా వారి ఆదేశాల ప్రకారం నల్లగొండ డి.ఎస్.పి పర్యవేక్షణలో తేదీ: 16.07.2024 రోజు విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి పైన



కారులో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్నారు అని నమ్మదగిన సమాచారం మేరకు సిఐ శాలిగౌరారం, కేతేపల్లి యస్. ఐ వారి సిబ్బంది మరియు జిల్లా టాస్క్ ఫోర్స్ సిఐ రమేశ్ బాబు, ఎస్ఐ లు మహేందర్, మహేశ్ వారి సిబ్బంది యుక్తంగా కొర్లపహాడ్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా సూర్యాపేట వైపు నుండి హైదరాబాద్ వైపుకు వెళ్ళు రోడ్డులో ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర నికి చెందిన కారు అనుమానాస్పద స్థితిలో వస్తుండగా, యస్.ఐ తన సిబ్బందితో యుక్తంగా పట్టుబడి చేసి అట్టి వాహనాన్ని తనికి చేయగా (89) ప్యాకెట్లు లలో గంజాయిని తమ కారు వెనుక డిక్కీలో వేసుకొని ఉత్తర ప్రదేశ్ లోని ప్రేమ్ సింగ్ డెలివరీ చేయుటకు వెళ్ళు చుండగా మార్గ మద్యంలో కొర్లపహాడ్ చెక్ పోస్ట్ వద్దకు వచ్చే సరికి ఈ రోజు పోలీస్ వారు పట్టు బడి చేసి, వారి వద్ద నుండి అందాజ 73.825 కె. జి ల గంజాయి, (5 ) సెల్ ఫోన్ లు, మరియు గంజాయి రవాణా చేయుటకు ఉపయోగించిన కారు నంబర్ యూపీ-19- జె-0018 లను స్వాదిన పరుచుకున్నారు. ఇట్టి గంజాయిని రవాణ చేసినందుకు ఒకొక్కరికి 20,000/- రూ,,లు చొప్పున ప్రేమ్ సింగ్ ఇచ్చేవాడు. ఇట్టి గంజాయి విలువ సుమారు రూ. 18,45,625/- కలదు.

ఇట్టి గంజాయిని పట్టుబడి చేసి, నెరస్థులను అరెస్ట్ చేసిన శాలిగౌరరం సి ఐ శ్రీ కె. కొండల్ రెడ్డి, కేతేపల్లి యస్.ఐ ఏ. శివ తేజ, సిబ్బందిను మరియు జిల్లా టాస్క్ ఫోర్స్ సిఐ రమేశ్ బాబు, ఎస్ఐ లు మహేందర్, మహేశ్ వారి సిబ్బంది ప్రభాకర్, కొండల్, లక్ష్మి ప్రసాద్, శ్రీను, లింగరాజు, గిరి లను యస్.పి, అభినందించారు.




# రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు

## రైతులందరూ హాజరు కావాలి

మునగాల జులై 17 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో 2023 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టుగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన రేవంత్ ప్రభుత్వం రేపటినుండి లక్షలోపు రుణాలు మాఫీ ప్రారంభం కానున్నందున గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తూ లబ్ధిదారులతో ముఖాముఖిగా మాట్లాడతారు. ఈ సందర్భంగా మునగాల మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించవచ్చని రుణమాఫీ ను రైతుల ఖాతాలలోకి నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుందని రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్ధిదారులతో సంబరాలు జరుపుకోవాలని ఇట్టి కార్యక్రమంలో అభ్యుదయ రైతులు, బ్యాంకు ప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వ్యవసాయ శాఖ అధికారులు పిలుపునిచ్చారు.

# తొగర్రాయి చెరువు 20 ఎకరాలకు పైగా కబ్జా



కోదాడ టౌన్ జులై 17(ప్రజాజ్యోతి): కోదాడ మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో నీ చెరువు సుమారు 20ఎకరాలకు పైగా కబ్జా కు గురి అయింది అని సంతాన వేణుగోపాలస్వామి దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో ఆయన నివాసంలో చెరువు సంఘ సభ్యులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాకతీయ కాలం లో గ్రామంలో 9 కుంటలు ఉన్నాయి. కాల క్రమేణా 8 కుంటలు ఆక్రమణకు గురి కాగా వున్న ఒకే ఒక కుంట ప్రస్తుతం వున్న చెరువు. అది కొంత భాగం చిలుకూరు మండల పరిధిలో వుంది. 642 సర్వే నెంబర్ లో 54 ఎకరాల 12 కుంటల భూమి వుండాలి దానిలో 20ఎకరాల కు పైగా ఆక్రమణకు గురి అయింది అన్నారు. శిఖం భూములు మొత్తం కబ్జా చేస్తూ చెరువు మొత్తం కబ్జా చేస్తు న్నారు అన్నారు. ఈ విధంగా ఆక్రమించుకుంటూ పోతే చివరి తరాలకు చెరువులు అంతరించి పోతాయి ఆయన అన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పం దించి చెరువులు కబ్జా కాకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు కన్నెబోయిన కొండలు,ముదిరాజ్ గ్రామ శాఖ ముఖ్యులు కన్నెబోయిన వీరయ్య, కన్నబోయిన సత్యనారాయణ, కన్నబోయిన ఏడుకొండలు, కన్నెబోయిన సింగర్ అయ్యా , కన్నబోయిన ఉపేందర్ ,కన్నెబోయిన సత్యం, కన్నబోయిన గాంధీ, కన్నెబోయిన నాగి తదితరులు పాల్గొన్నారు,

## సాయుధ పోరాట యోధుడు పాల్వంచ రాములు స్ఫూర్తితో

# ప్రజా పోరాటాలు చేయాలి

**సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లల పెంటయ్య**

**సిపియం ఆధ్వర్యంలో వర్ధంతి**



ప్రజా జ్యోతి జులై 17 రామన్నపేట: తెలంగాణ సాయుధ పోరాట నాయకుడు పాల్వంచ రాములు స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్మించాలని సిపియం జిల్లా కమిటి సభ్యులూ జల్లల పెంటయ్య తెలిపారు. సిపియం నాయకుడు,తెలంగాణ సాయుధ పోరాటంలో పాత్ర వహించిన పాల్వంచ రాములు 18వ వర్ధంతి సందర్భంగా పట్టణ కేంద్రం బిసి కాలనీలో సిపియం టౌన్ కమిటి ఆధ్వర్యంలో చిత్ర పటానికి పూలమాల వేసీ జోహార్లు అర్పించి అనంతరం మాట్లాడుతూ పాల్వంచ రాములు వెట్టి చాకిరికి వ్యతిరేకంగా,భూస్వామ్య దోపిడికి వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టి పోరాడిన యోదుడు. నిజాం సైన్యం గ్రామాల మీద పడి దోస్తున్నపుడు ఎదురు నిలిచి ఉద్యమించాడు. స్వతహాగా కళాకారుడిగా ఆటా పాటలతో ప్రజలను చైతన్యం చేశారు.రావి నారాయణరెడ్డి,ఆరుట్ల కమలాదేవి దళాల్లో చురుకుగా పని కనిపిస్తే కాల్చివేయాలనే నిర్బంధాలను ఎదుర్కొన్నాడు.ఆజాంగా పేరు మార్చుకుని అజ్ఞాత జీవితం గడిపిన మహా నాయకుడు పాల్వంచ రాములు కడదాక ఎర్ర జండా వదలని విక్రమార్కుడన్నారు. పాల్వంచ రాములు జీవితాన్ని చరిత్ర పుస్తకాల్లో లిఖించాలని తెలిపారు వారి స్ఫూర్తితో మరిన్ని పోరాటాలు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రేడ్డి,టౌన్ కార్యదర్శి గాదె నరేందర్,మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్,నాయకులు కందుల హనుమంతు,గొరిగె సోములు,మునికుంట్ల లెనిన్,పాల్వంచ శంకర్, లక్ష్మి, వెంకటేశం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు రుణమాఫీ పట్ల సంబరాలు



కోదాడ టౌన్ జూలై 17 (ప్రజా జ్యోతి): కోదాడ మండలపరిధిలోని కాపుగల్లు రైతు వేదిక వద్ద రేపు గురువారం రుణమాఫీ సంబరాలు నిర్వహిస్తున్నట్లు కోదాడ పిఏసీఎస్ ఛైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ హాజరుకానున్నట్లు తెలిపారు.రైతులు, పిఏసీఎస్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## విద్యుత్ షాక్‌తో

# మహిళా మృతి

తుంగతుర్తి జులై 17 (ప్రజా జ్యోతి) :విద్యుత్ షాక్ తగిలి మహిళ మృతి చెందిన సంఘటన తుంగతుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని సంగెం గ్రామంలో చోటు చేసుకుంది. తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండలు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని సంగెం గ్రామానికి చెందిన ఏషమల్ల జయమ్మ (54) భర్త మోష బుధవారం ఉదయం 9:30 గంటల సమయంలో ఆమె ఇంటి వెనకాల ఉన్న మోటారు పనిచేయకపోవడంతో వైరు పట్టుకొని సరి చేస్తుండగా కుడి చేతికి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మహిళా అక్కడికక్కడే మృతి చెందింది.విద్యుత్ షాక్ తగిలిందని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతురాలి కుమార్తె బండ్ల మహేశ్వరి భర్త సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వర్షాకాలంలో ప్రజలు విద్యుత్, ఎలక్ట్రిక్ పోల్స్ వద్ద నీటి తాకిడి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.







## చెన్నకేశవ ఆలయంలో తొలి ఏకాదశి పూజలు

**ప్రత్యేక అలంకరణలో చెన్నకేశవ స్వామి**

రామన్నపేట జూలై 17(ప్రజాజ్యోతి): రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీదేవి భూదేవి సమేతచెన్నకేశవ స్వామి దేవస్థానం నందు బుధవారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు కారంపొడి నరసింహా చార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంవత్సరంలో తొలి పండగ ప్రారంభం సందర్భంగా ఆలయంలో ఉన్నటువంటి దేవతామూర్తులకు అభిషేకం నిర్వహించి తదుపరి ప్రత్యేక అలంకారణలో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులుమాట్లాడుతూ తొలి ఏకాదశి పర్వదినం నాడు ప్రాతకాలమే తలస్నానం ఆచరించి తదుపరి ఆలయ దర్శనం చేసుకోవాలని ముఖ్యంగా విష్ణు మూర్తులు లక్ష్మీదేవి ఆరాధించాలని తద్వారా సకల ఇష్ట కామ్యార్థసిద్ధి కలుగుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ లవణం ఉపేందర్ మరియు కమిటీ సభ్యులు కొత్త మాసు మధుసూదన్,కసిరెడ్డి ఇంద్ర రెడ్డి,సోమ నరసింహా చారి, కొత్త మాసు నవీన్, పడం సత్యసాయి, మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

## ప్రతి ఉద్యోగికి బదిలీ సహజమే

నాగారం జూలై 17 ప్రజా జ్యోతి: ప్రతి ఉద్యోగికి బదిలీ సహజమే అని నాగారం సర్కిల్ సీఐ రఘువీర్ రెడ్డి అన్నారు.



బుధవారం నాగారం మండలం పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ గా విధులు నిర్వర్తిస్తున్న వెంకట్ రెడ్డి నల్గొండ 12 బెటాలియన్ ట్రైనీ క్లాస్ లకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సీఐ రఘువీర్ రెడ్డి పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం సిఐ మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీ సహజమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట రాములు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీర్ల ఊరేగింపు

యాదాద్రిభువనగిరి , ప్రజా జ్యోతి ప్రతినిధి: మొహరం పండగ సందర్భంగా భువనగిరి మండలంలోని మన్నెవారిపంపు గ్రామంలో పీర్ల పండుగను కులమతాలకతీతంగా ఘనంగా జరుపుకున్నారు బుధవారం గ్రామంలో ఇంటింటికి రాగా ప్రజలు, భక్తులు ఊదు బెల్లం తో కుడుకలు దట్టీలు సమర్పించుకొని మొక్కులను చెల్లించుకున్నారు. సాయంత్రం పీర్లను ఊరేగింపు నిర్వహించిన అనంతరం మక్కకు (బావిలో వేశారు) సాగనంపారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు బోయిని గండయ్య, పెంటయ్య, హరినాథ్, మాజీ సర్పంచ్ బోయినీ పాండు, మెడబోయిన రాజయ్య, జహంగీర్, మెరుగు నరసింహ, హరినాథ్, గణేష్, బోయిని మల్లేశం, జంగయ్య, శ్రీనివాస్, అంకర్ల కిషన్, బోయిని మదన్, మధు, సాయి కిరణ్, ఉపేందర్, మధు, మణికంఠ, గోరేమియా, సలీం సాజిత్ తదితరులు పాల్గొన్నారు.



# 2 లక్షల రుణమాఫీకి శ్రీకారం

**నేడే లక్ష వరకు రైతు ఖాతాలోకి..**
**ఆరోహన క్రమంలో రైతులందరికీ చెలింపు..**
**రైతు సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం..**
**అన్ని రైతు వేదికలో రైతు సంబరాలు..**
**మేము పాలకులం కాదు సేవకులం మాత్రమే..**
**దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్..**



దేవరకొండ జూలై 17 (ప్రజా జ్యోతి ) కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా 2లక్షల రైతు రుణమాఫీ చేస్తామని చెప్పిన మాట ప్రకారం వెంటనే ఒకే దఫాలో రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నామని,కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసమే ఏర్పడిందని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ తన కార్యాలయంలో తెలిపారు. గత ప్రభుత్వం ఎన్నో రకాలుగా రైతులని మోసం చేసి లక్ష వరకు కూడా అందరికీ రుణ మాఫీ చేయలేదని అన్నారు ఇచ్చిన మాట కోసం నేడే లక్ష రూపాయల వరకు రైతు ఖాతాలోకి నేరుగా జమ చేయనుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలకులం కాదు, సేవకులం అంటూ ప్రజా పాలలో చాలా మార్పులు తీసుకొచ్చిందని ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటుందని వారు భరోసా ఇచ్చారు. అనంతరం రైతు భరోసా కూడా రైతుల అభిప్రాయాలు తెలుసుకుని అసెంబ్లీలో చర్చించి రైతు భరోసా కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## నేడు వర్ధమానుకోటకు ఎమ్మెల్యే రాక



నాగారం జులై 17 ప్రజా జ్యోతి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ ప్రకటిస్తూ జరుపుకునే రైతు రుణమాఫీ వారోత్సవాల్లో భాగంగా గురువారం తుంగతుర్తి నియోజకవర్గంలో నాగారం మండలం వర్ధమానుకోట రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి గణేష్ అధ్యక్షతన నిర్వహించే రుణమాఫీ వారోత్సవాల ప్రారంభోత్సవానికి విచ్చేయుననట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమలో రైతులు నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## భూమి పూజ చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

### 21 ఫీట్ల శ్రీ ఆంజనేయస్వామి విగ్రహానికి భూమి పూజ

యాదాద్రి భువనగిరి ప్రజా జ్యోతి ప్రతినిధి: శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో శ్రీ ఆంజనేయ స్వామి 21 ఫీట్ల విగ్రహాన్ని ప్రతిష్టించడానికి బుధవారం విగ్రహ దాత ఊటుకూరి నాగమణి భాస్కర్ ల చేతుల మీదుగా భూమి పూజ చేశారు.ఈ పూజా కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ తాడూరు చంద్రయ్య దొంత లక్ష్మణ్ తాడూరు కృష్ణయ్య ఆలయ మాజీ చైర్మన్ తాడే%ి% రాజశేఖర్ స్థానిక కౌన్సిలర్ వడిచెర్ల లక్ష్మి కృష్ణ మల్లికార్జున్ సంతోష్ కుమార్ మాజీ కౌన్సిలర్స్ తాడూరు బిక్షపతి తాడూరు నరసింహ నరాల శంకర్ తాడూరు మల్లేష్ గారు మనీష్ తాడూరు కుమార్ లింగచారి పల్వాటి రామాంజనేయులు కలకొండ రాము మహేశ్ ఆలయ అర్చకులు మణిశర్మ వెంకటేశ్వర్లు మాటూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు



# 50 కోట్లు ఇచ్చిఎమ్మెల్యేలను కొంటున్నారు

### ప్రజావ్యతిరేక పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకం గా ప్రజా ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నాం

### జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి




భువనగిరి,జులై 17 (ప్రజాజ్యోతి): తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఒక్కొ ఎమ్మెల్యేకు 50 కోట్ల రూపాయలు ఇచ్చి బతిమిలాడి కొనుగోలు చేస్తున్నారని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. బుధవారం బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి తో కలిసి నిర్వహించి,మాట్లాడారు. రేవంత్ రెడ్డి సర్కార్ రైతు రుణమాఫీ రైతుబంధు విషయం అభిప్రాయ సేకరణ పేరుతో నాటకాలు ఆడుతుందని,సాగుచేసిన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు తెలంగాణ అభివృద్ధిని చూస్తూ పార్టీని పట్టించుకోకపోవడం, చిన్నచిన్న పొరపాట్ల వల్ల ఎన్నికలలో ఓడిపోవడం జరిగిందని, ఎన్నికలలో గెలుపోవటములు సహజమని అన్నారు. కాగా గతంలో బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్,ఎన్నికలను చేర్చుకొని పొరపాటు చేశామని, అందుకే ప్రజలు జీర్ణించుకోలేదన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ కూడా మేము,చేసిన పొరపాటును పునరావృతం చేస్తుందని, వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.రేవంత్ రెడ్డి ఇచ్చిన,హామీలను,ఏ ఒక్కటి అమలు చేయగా నెలలో ప్రాంతంలో సీఎం మంత్రులు ఎమ్మెల్యేలు పూర్తిగా విఫలమయ్యారని,ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి రైతు బంధు,రైతు బీమా,ఆసరా,దళిత బంధు మహాలక్ష్మి,తులం బంగారం అమ్మాయిలకు స్కూటీ, నిరుద్యోగ భృతి,గిరిజన భృతి, తోపాటు ఏ పథకాన్ని సక్రమంగా అమలు చేయడం లేదని విమర్శించారు.మూసీ ప్రక్షాళన కోసం 70000 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి, రైతులకు రైతుబంధు పై ప్రజాప్రతి సేకరణ ఎందుకని, రైతులపై సీఎంకు ప్రేమ ఉందని నిలదీశారు. సీఎం గతంలో ఒక మాట ప్రస్తుతం ఒక మాట సీఎం గతంలో ఒక మాట ప్రస్తుతం ఒక మాట మాట్లాడుతున్న సీఎం పరిపాల కోతలేని వ్యక్తిని ఆయన పరిపాలనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనియెడల ప్రజాక్షేత్రంలో మోసపూరిత విధానాలపై ప్రత్యక్ష కార్యాచరణ ప్రకటించి, ప్రజా పోరాటాలు నిర్వహించను న్నట్లు తెలిపారు.గతంలో త్రాగునీరు,కరెంటు ప్రజలకు ఎలాంటి,అంతరాయం లేకుండా లభించేదని ప్రస్తుతం తాగునీరు కూడా సరిగా లభించడం,లేదన్నారు. ఇసుక అక్రమ రవాణా ఎమ్మెల్యేలకు ఒక వరంలా మారిందని ఆరోపించారు.తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలో యాదాద్రి ఫ్లవర్ ప్లాంట్ కు ఒక రోజుకు 50 లారీల చొప్పునని పర్మిషన్ తీసుకొని,మిగతా 300 లారీలను హైదరాబాద్కు తరలించి సొమ్ము చేసుకుం టున్నారనిఆరోపించారు.రాష్ట్రంలో క్రైమ్ రేటు పెరిగిందని,ప్రభుత్వ యంత్రాంగం ఏం చేస్తుందని ప్రశ్నించారు.పది సంవత్సరాల లోపు రెండు క్రైమ్ రేటు ఇప్పుడు ఎలా పెరిగిందని , సెక్రటేరియట్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 10:30 కు పోతే ఎవరూ రాలేదని, 11:30 వరకు కూడా కేవలం 15% మాత్రం మనదే వచ్చారని, ప్రభుత్వ అసమర్థత కారణంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయడం లేదని ఆరోపించారు. పరిపాలన చేతగాని అసమర్థులని విమర్శించారు.ఈ కార్య క్రమంలో రాష్ట్ర నాయకులు జడల అమరేందర్ గౌడ్ కొలుపుల అమరేందర్ సుదగాని,హరి శంకర్,కల్లూరి రామచంద్ర రెడ్డి,ఎనబోయిన ఆంజనేయులు,ఏవి కిరణ్ కుమార్,జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్ రెడ్డి,సుభాష్ మైనారిటీ నాయకులు ఖాజా అజీమొద్దీన్,బబ్లు మజహర్, ఇస్మాయిల్, ముజీబ్, రహీం,అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు నమస్కారం



యాదాద్రిభువనగిరి, ప్రజా జ్యోతి ప్రతినిధి: రేపు అనగా 18/7/2924 నాడు ఉదయం 10:30 గంటలకు తుర్కపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో తొలివిడతగా అర్హులైన రైతులందరికీ లక్ష రూపాయల మేరకు రుణమాఫీ కానుంది.కావున రైతు వేదికలో రైతు సంబురాలు కలదు కావున ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ - ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ %మీూా% బీర్ల ఐలయ్య వస్తున్నారు కావున రాష్ట్ర జిల్లా నాయకులు,మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు,మహిళా శాఖ,అను బంద సంఘాల నాయకులు,మండల నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,%చీూఖ×% నాయకులు రావాలని మనవి.. లిగమనిక :- తమ గ్రామాల నుండి రైతులను తీసుకోని రాగలరు. మీ చాడ భాస్కర్ రెడ్డి తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్




## ప్రజల సమస్యల పరిష్కరించడంలో మున్సిపల్ పాలకవర్గం వైఫల్యం

### మురుగు నీటితో నిండిపోయిన కాలువలను పరిశీలిస్తున్న నాయకులు

ఆలేరు, జులై 17(ప్రజాజ్యోతి): నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ఆలేరు మున్సిపల్ పాలకవర్గం విఫలమైందని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిశీలన లో భాగంగా సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆలేరు పట్టణంలోని శివాలయం నుండి ఆయిల్ మిల్, రైస్ మిల్ వరకు ఉన్న మురుగు కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు పట్టణంలోని శివాలయం ప్రధాన రహదారిలో ఉన్న మురుగు కాలువ 30 సంవత్సరాల క్రితం నిర్మించగా పాలకుల నిర్లక్ష్యంతో మురికి కాలువ కోరుకుపోయి నీరు నిలిచి ఉండడంతో దోమలకు, పందులకు ఆవాసంగా మారిందని ఉన్నారు. దీనికి తోడు రోడ్డుపై పలు వాహనాలు వెళ్ళడంతో సదరు మురికి కాలువ మట్టితో కూరుకుపోయిందని నీరు నిలవడంతో దోమలు చేరి ప్రజలు రోగాల పాలవుతున్నారని, ఈ విషయంపై పాలకవర్గానికి వినతులు అందజేసిన పట్టించుకోవడం దారుణం అన్నారు. మురుగు కాలువ శిథిలావస్థకు చేరుకుందని, తాత్కాలిక మరమ్మత్తులకు బదులు శివాలయం నుండి భూగర్భ మురుగు వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పందించి తక్షణమే సమస్యకు పరిష్కారం చూపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొరిగాడి రమేష్, వడ్డేమాన్ బాలరాజు, చింతల నాగరాజు, చెక్క పరుశరాములు, వడ్డేమాన్ విప్లవ్, మైలారం రమేష్, ఎండి ఖలీల్, ఎర్ర రాజు, దండు నాగరాజు, ఎండి అఖిల్, ఎండి మతిన్ తదితరులు ఉన్నారు.



## ఆర్‌బీ నగర్‌లో పీర్ల పండుగ సందర్భంగా దట్టీలు,పూల సేరా సమర్పణ

### పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్



భువనగిరి,జులై 17 (ప్రజాజ్యోతి) : భువనగిరి మున్సిపాలిటీ లో పీర్ల పండుగ ఉత్సవాలను లో భాగంగా స్థానిక మంగళవారం ఆర్ బీ నగర్ లో అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో ప్రారంభ మయ్యాయి.నిర్వాహకులు విద్యుత్తు కాంతులను,అగ్ని గుండం,భక్తుల కోసం మౌళిక సదుపాయాల కల్పించారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. అసేదూల హోరెత్తి,కాళ్ళ గజ్జెలు ఇమ్మతి,డప్పుల మోతలతో ఆట,పాటలతో అప్రాంతమంత దద్దరిల్లింది.పీర్ల పండుగ సందర్భంగా తంగేళ్లపల్లి రవికుమార్ పూల సేరా, దట్టీలు,సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను,చెల్లించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,కుల మతాలకు అతీతంగా అత్యంత వైభవంగా పండుగ ఉత్సవాలను జరుపు కోవడం ఇలాంటి సంప్రదాయం అనాదిగా వస్తుందని ఆయన అన్నారు.అన్ని,వర్గాల ప్రజలను శాంతి సామరస్యం, సమైక్యతను గుర్తు చేసేది పీర్ల పండుగ అన్నారు.ప్రతి ఒక్కరూ పండుగ ఉత్సవాలను ఘనంగా,జరుపుకోవాలని కోరారు.మొక్కిన, దర్శించు కున్న కోరిన కోరికలు తీరు తాయనిభక్తుల అనాదిగా భక్తుల,విశ్వాసం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సల్లావుద్దీన్,జలీల్ ఖాన్, యాదగిరి,సత్యనారాయణ, సలీం,శంకర్,ముతవల్లి నిర్వా హకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**వివేకానంద వృద్ధాశ్రమ నిర్వాహకులు సవరాల సత్యనారాయణ**



చివ్వెంల జూలై 17(ప్రజాజ్యోతి):చివ్వెంల మండలం దురాజ్పల్లి గ్రామ సమీపంలోని వివేకానంద వృద్ధాశ్రమం లో స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ప్రముఖ నగరాలకు చెందిన దవాకానాల ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగ చేసుకోవాలని వివేకానంద వృద్ధాశ్రమ నిర్వాహకులు సవరాల సత్యనారాయణ అన్నారు.బుధవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని వివేకానంద వృద్ధాశ్రమంలో హైదరాబాద్కు చెందిన కంచి కామకోటి వారి శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.కంటి సంబంధిత వ్యాధులకు ఉచిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆపరేషన్లు మందులు అందజేయడం జరుగుతుందన్నారు.ఆసుపత్రి ఆర్గనైజర్ బాలరాజు మాట్లాడుతూ ఆసుపత్రి ఆధ్వర్యంలో 30 లక్షలు కంటి ఆపరేషన్లు ఐదు కోట్ల మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.ఆపరేషన్ అవసరం ఉన్న వారిని హైదరాబాద్కు తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్ నిర్వహించే నెల తరువాత మళ్లీ వచ్చి వారిని పరీక్షించడం జరుగుతుందన్నారు. దూరప్రాంతాలకు వెళ్లి ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేదలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు రిషాయ్,వేదిక, పార్వతి,గోల్డెన్, సందీప్,వృద్ధాశ్రమ ట్రస్ట్ సభ్యులు తల్లాడ కృష్ణమూర్తి,బండి శ్రీనివాస్,కొత్త మల్లికార్జున్,కోటగిరి రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

రామన్నపేట జూలై 17 ప్రజా జ్యోతి: రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన కునూరు లక్ష్మయ్య, అకాల మృతికి చింతిస్తూ కాంగ్రెస్ జిల్లా నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్, మృతుని కుటుంబ సభ్యులకు, పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఆదుకుంటానని హామీ ఇచ్చారు, వీరి వెంట పాల్గొన్నవారు, గోగుసత్తయ్య యాదవ్, కునూరు నరేష్ గౌడ్, కునూరు రాజు, నేరటి రమేష్, కునూరు వెంకటేష్, కునూరు నరేష్, బైకానీ నరేష్, జేల్లా శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.



## చిన్నారులను ఆశీర్వదించిన అంతటి పద్మా రమేష్ గౌడ్

రామన్నపేట జూలై 17 ప్రజా జ్యోతి: రామన్నపేట మండలం బోగారం గ్రామంలో మేడి కృష్ణ రేవతి దంపతుల కుమార్తెలు. సాక్షి, అవంతికల,శారీ ఫంక్షన్ వికాస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా గ్రామ పెద్దలు అంతటి పద్మా రమేష్ గౌడ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించి10.000 రూపాయల నగదు కానుకగా అందజేసి ఆశీర్వదించారు, వీరి వెంట పాల్గొన్నవారు, పబ్బు ధనుంజయ ,కడారి మల్లేశం,చలమల్ల నర్సింహారెడ్డి, బద్దుల పాపయ్య యాదవ్, గోగు ఐలయ్య, తెలుసురి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు,

## విద్యుత్ ఘాతానికి గురై మూడు పాడి గేదలు మృతి



కోదాడ టౌన్ జూలై 17 (ప్రజా జ్యోతి): కోదాడ లోని గుడిబండ రోడ్ లో పొలం లో మేస్తున్న గేదెలకు విద్యుత్ తీగలు తగిలి మూడు గేదెలు మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఒక్కో గేదెల విలువ సుమారు 2.5 లక్షలు ఉంటుందని బాధిత రైతుల దండల వీరారెడ్డి, మారెడ్డి లింగారెడ్డి, షేక్ యాసుబ్ లు తెలిపారు. పాలు అమ్ముకొని బతుకుతున్న తమకు గేదెలు మృతి చెందడంతో ఉపాధి కోల్పోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎక్స్గ్రేషన్ చెల్లించాలని వారు కోరారు.

## సూర్యాపేటను పర్యాటక రంగంగా అభివృద్ధి చేస్తా

**తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 17(ప్రజాజ్యోతి):సూర్యాపేటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తానని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఆరెగూడెం,దాస్ తండా కు చెందిన వివిధ పార్టీల నుండి సీనియర్ నాయకులు పులగం వెంకట్రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు.అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతల్లో భాగంగానే చేరికల్ని స్పష్టం చేశారు రానున్న స్థానిక ఎన్నికల్లోను కాంగ్రెస్దే గెలుపు ఖాయమని అన్నారు ఇంజనీర్ల బృందంతో ఇప్పటికే సూర్యాపేట అభివృద్ధిపై ప్రణాళిక రూపొందించడం జరిగిందని సూర్యపేట అభివృద్ధికి 61 కోట్లు ఎస్టిమేషన్ రూపొందించామన్నారు.అంతేకాకుండా పిల్లలమర్రి,మూసి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి పర్యాటక కేంద్రాలుగా మారుస్తానని తెలిపారు.బిఆర్ఎస్ మునిగిపోయిన పడవ,కాళేశ్వరం మాదిరిగా కుంగిపోయిందని ఇప్పుడో అప్పుడో కొట్టుకపోవడం ఖాయమన్నారు.సిద్దిపేట తరహాలో అభివృద్ధి చేసేలా కృషి చేస్తున్నానని తెలిపారు.సూర్యాపేటలో మూడు సెల్ఫీ పాయింట్లు ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది.రెండు లక్షల ఉద్యోగాల భర్తీ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.రైతులను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ లక్ష్యం దాంట్లో భాగంగానే రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నామని పేర్కొన్నారు.



## త్యాగానికి ప్రతీక మొహర్రం

హాలియా,జులై17(ప్రజా జ్యోతి) : కర్బలా మైదానంలో జరిగిన యుద్ధంలో మహమ్మద్ ప్రవక్త మనవడు ఇమాం హుస్సేన్



బలిదానాన్ని స్మరిస్తూ ముస్లిం లోని ఓవర్గం ఏటా మొహర్రం వేడుకలు నిర్వహించడం సాంప్రదాయంగా వస్తోంది.ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మొదటి మాసాన్ని మొహర్రంగా పిలవడంతో పాటు పది రోజుల పాటు పవిత్ర దినాలుగా భావిస్తారు.త్యాగానికి ప్రతీకగా నిలిచే మొహర్రం వేడుకల్లో హిందువులు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటారు. మంగళవారం రాత్రి హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేటలో నిర్వహించిన మొహర్రం వేడుకలకు మున్సిపల్ చైర్మన్ గౌరవ సలహాదారులు ఎడవల్లి నరేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ముస్లిం సోదరులు భేదాభిప్రాయాలు లేకుండా కులమతాలకు అతీతంగా మొహర్రం వేడుకలు నిర్వహించుకోవడం ఆనందదాయకమని అన్నారు.దీంతో గ్రామాల్లో సోదర భావం ఏర్పడుతుందని అన్నారు. పండుగ సందర్భంగా రాత్రివేళ పీర్ల కొట్టం ఎదుట అగ్నిగుండం ఏర్పాటు చేసి అలావ్ ఆడారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు అంజాద్ ఖాన్,అన్వర్ ఖాన్,ఇసుఫ్ ఖాన్,ఫిరోజ్ ఖాన్, ఉస్మాన్ ఖాన్,లతీఫ్ ఖాన్,అఫ్రోజ్ ఖాన్,హమీధ్ ఖాన్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి పర్వదినం

**రెండు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తుల రాక**



మిర్యాలగూడ, జులై 17,( ప్రజా జ్యోతి ): తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం నియోజకవర్గంలోని కృష్ణ తీరంలో ఉన్న పుణ్యక్షేత్రాలు రెండు తెలుగు రాష్ట్రాలనుండి పెద్ద ఎత్తున చేరుకున్న భక్తులతో పోటెత్తాయి. దామరచర్ల మండలంలోని పవిత్ర కృష్ణ- మూసి నదుల సంగమ క్షేత్రంగా విరాజిల్లుతున్న వాడపల్లి క్షేత్రానికి తెల్లవారుజాము నుండి పెద్ద ఎత్తున భక్తులు చేరుకున్నారు.ఇక్కడ శివ కేశవులకు నిలయమైన శ్రీ మీనాక్షి అగస్తేశ్వర స్వామి, శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయాలలో హరిహరులను భక్తులు భక్తితో సేవించారు. అడవిదేవులపల్లి మండలంలోని కృష్ణ తీరంలో వేంచేసిన పంచ దేవాలయాలను భక్తులు దర్శించుకున్నారు. సూర్యదేవాలయం, కనకదుర్గ అమ్మవారు, శివాలయం, రామాలయం, ఆంజనేయ స్వామి క్షేత్రాలు వెలసి ఉన్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు ఆలయ కమిటీ, సకల ఏర్పాట్లను నిర్వహించారు. ఆయా క్షేత్రాలలో హరిహరుల నామ స్మరణతో మార్మోగాయి.



## గుండెపోటుతో వ్యక్తి మృతి



అనంతగిరి జూలై17( ప్రజా జ్యోతి): గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని పాలారం ఆవాస గ్రామమైన రంగయ్య గూడెం గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం... రంగయ్య గూడెం గ్రామానికి చెందిన షేక్ లాల్ సాబ్ వయస్సు 37 వృత్తిరీత్యా ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ కుటుంబ సభ్యులతో జీవనం కొనసాగిస్తున్నాడన్నారు. రోజు మాదిరిగానే ఉద్యోగానికి వెళ్లినట్లు తెలిపారు. చాతిలో నొప్పి రావడంతో ముందస్తుగానే ఆస్పత్రికి వెళ్లిన ఫలితం లేకపోవడంతో గుండెపోటుతో మృతి చెందినట్లు తెలిపారు మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు. తనయుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ఆర్తనాధాలతో కన్నీరు మున్నీరు అయ్యారు.

## ఘనంగా మొహరం వేడుకలు



నడిగూడెం, జులై 17, ప్రజా జ్యోతి: మండల కేంద్రంతో పాటు మండలంలో వల్లాపురం సిరిపురం గ్రామాలలో మొహరం పండుగను ఘనంగా జరుపుకున్నారు. బుధవారం మండల కేంద్రంలో మొహరం పండగను పురస్కరించుకొని గ్రామ పుర వీధులలో భారేమమ్ ను భక్తిశ్రద్ధలతో ప్రతి ఇంటికి తిప్పుతూ హిందూ ముస్లిం సోదర భావంతో ప్రతికగా నిలిచే మొహరం పండుగను ఘనంగా నిర్వహించి పీర్ల సందడి చేశారు.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని మొహరం పండుగను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు.

## రైతు రుణమాఫీ సంబరాలకు రైతులు హాజరు కావాలి

అనంతగిరి జూలై17( ప్రజా జ్యోతి): రైతు వేదికలో రుణమాఫీ సంబరాలకు ప్రతి గ్రామం నుండి రైతులు హాజరుకావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష లోపు రుణమాఫీని సాయంత్రం మూడు గంటలకు విడుదల చేసి రైతు వేదికలో లబ్ధిదారులతో ముఖాముఖిగా పాల్గొని మాట్లాడనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన సాగుతుందని అన్నారు. గత ప్రభుత్వం రెండు పర్యాయాలు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన విడతలవారీగా ఇవ్వకపోవడంతో వడ్డీమాపి అమలు కార్యక్రమంగా మిగిలి పోయిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో ప్రకృతి వైపరీత్యాలకు చిడపురుగులతో పంట నష్టపోయిన రైతులను ఆదుకున్న దాఖలాలు లేవన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొని కార్యక్రమాన్ని తిలకించి సంబరాలు జరుపుకోవాలని అన్నారు.



# ఆంధ్రా కు అక్రమంగా తరలిస్తున్న 60బస్తాల పిడిఎస్ బియ్యం, వాహనం పట్టివేత

**నలుగురి పై కేసు నమోదు**

మిర్యాలగూడ, జులై 17,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మండలంలోని కొత్తగూడెం శివారులో బుధవారం తెల్లవారుజామున అశోక్ లేలాండ్ గూడ్స్ వాహనంలో అక్రమంగా ఆంధ్రకు తరలిస్తున్న 60 బస్తాల పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై కే.నరేష్ కుమార్ తెలిపారు. సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం, నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన పిండిపూలు పర్వతాలు అనే బియ్యం వ్యాపారి లబ్ధిదారుల నుండి తక్కువ ధర కొనుగోలు చేసిన పిడిఎస్ బియ్యాన్ని తెల్ల బస్తాలలో నింపి, ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా దాచేపల్లి గ్రామానికి చెందిన నరసింహారావు అనే మరో వ్యాపారి వద్ద దిగుమతి చేసేందుకు గూడ్స్ వాహనంలో



పంపిస్తున్నాడని తెలిపారు. తెల్లవారుజామున పెట్రోలింగ్ చేస్తుండగా సదర వాహనం అనుమానాస్పదంగా కనిపించడంతో నిలిపివేసేందుకు పోలీసులు ప్రయత్నించగా, ఆపకుండా పారిపోతుండటంతో పోలీసులు తమ వాహనంలో వెంటాడి కొత్తగూడెం శివారులో బండిని పట్టుకున్నారు. డ్రైవర్ కార్తీక్ ను, మరోబియ్యం వ్యాపారుల అనుచరుడు గోపి ని అదుపులోకి తీసుకోని విచారించడంతో అక్రమ తంగం బయటపెట్టినట్టు తెలిపారు. ఈ కేసులో నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందించే పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా కలిగి ఉన్న వ్యాపారం చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత మూడు నెలల కాలంలో తమ స్టేషన్ పరిధిలో 11 కేసులు నమోదు చేశామని 330 క్వింటాళ్ల పిడిఎస్ బిఆర్ ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐకే నరేష్ తెలిపారు.

# పద్మశాలి పట్టణ అధ్యక్షుడిగా పాశికంటి శ్రీనివాస్



**పాశికంటి శ్రీనివాస్.**



**పాశికంటి శ్రీనివాసులు సన్మానిస్తున్న పద్మశాలి కులస్తులు.**

ఆలేరు, జూలై 17(ప్రజాజ్యోతి): ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా పాశికంటి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. బుధవారం ఆలేరు పట్టణంలోని జనార్ధన్ ఫంక్షన్ హాల్లో జరిగిన పట్టణ పద్మశాలి ఎన్నికలలో చింతకింది రామానుజన్ పై 77 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఉదయం 12 గంటలకు పద్మశాలి సంఘం ఎన్నికలలో అధ్యక్ష పదవికై చింతకింది రామానుజం, పాశికంటి శ్రీనివాస్, రాపోలు ప్రకాష్, బడుగు జహంగీర్ పోటీ పడగా, చివరి నిమిషంలో బడుగు జహంగీర్ పోటీ నుండి తప్పుకున్న గా ముగ్గురు పోటీలో మిగిలారు. అధ్యక్ష పదవికి చివరి నిమిషం వరకు ఏకగ్రీవం కోసం ప్రయత్నించిన సాధ్యం కాకపోవడంతో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలకు విచ్చేసిన 177 మంది సభ్యులు తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారు. పాశికంటి శ్రీనివాస్ కు 116 ఓట్లు రాగా, చింతకింది రామానుజంకు 39, రాపోలు ప్రకాష్ కు 19 దక్కాయి. తనపై నమ్మకంతో తనకు ఓటు వేసి గెలిపించినందుకు శ్రీనివాసు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. పద్మశాలి కులస్తులు ఆయనకు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# రుణమాఫీ జీవోను రైతుల రుణమాఫీకి ప్రయోజనకరంగా సవరించాలి

**వై వి**



నడిగూడెం, జులై 17. ప్రజా జ్యోతి : రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.567 తేది. 15.7.2024 ప్రకారం రైతుల రుణమాఫీకి రూపొందించిన నిబంధనలలో గల అంశాలను సవరించి 2 లక్షల వరకు రుణం పొందిన రైతులకు లబ్ధికలుగునట్లు సవరించాల్సిందిగా తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు.

స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు . ప్రభుత్వ జీవో ప్రకారం రేషన్‌కార్డు ఆధారితంగా ఉన్నవారందరినీ ఒకేకుటుంబంగా పరిగణించి, కుటుంబంలో ఒక వ్యక్తికే రుణమాఫీ వర్తింపజేయడం వలన కుటుంబంతో విడిపడినవారికి రుణమాఫీ వర్తించదు. ఆదార్‌కార్డు, పాస్‌బుక్ డేటా, పిడిఎస్(రేషన్‌కార్డు డేటా) ఒకటిగా ఉన్న వారికే వర్తింపచేశారు. ఆదార్‌కార్డు లేని వారు, పాస్‌బుక్, రేషన్ కార్డు లేని కుటుంబాలు లక్షల్లో ఉన్నాయి. పాసు పుస్తకాల కొరకు ధరణిలో 12 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్లు ప్రభుత్వ ప్రజాపాలన సర్వేలో తేలింది. అలాగే రేషన్‌కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారు కూడా లక్షల సంఖ్యలో ఉన్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం ఆదార్‌కార్డు, పాస్‌బుక్, రేషన్‌కార్డు ఉన్న వారికే వర్తింపజేశారు. వ్యవసాయం కొరకు రుణం తీసుకున్న సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్ (స్వయం సహాయక బృందాలు) జాయింట్ లయబిలిటీ గ్రూప్, రైతు మిత్ర గ్రూప్, కౌలుదారులకు ఇచ్చిన లోన్ ఎలిజబిలిటీ కార్డు ఉన్న వారికి రుణ మాఫీ వర్తించదని ప్రకటించారు. వాస్తవానికి ఈ నాలుగు గ్రూపుల్లోని వారు అత్యంత పేదలే కాక దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల్లో ఉండి వచ్చిన వారే ఎక్కువ. రీ%-%షెడ్యూల్డ్ చేసిన రుణాలకు కూడా రుణమాఫీ వర్తించదని నిబంధన చెబుతున్నది. గతంలో కరువులు, వరదల వల్ల నష్టపోయిన రైతులకు బ్యాంకులు రుణారు 3%-%5 సంవత్సరాల వాయిదాలపై రీ%-%షెడ్యూల్ చేశారు. వీరికి రుణమాఫీ వర్తించదు. రెండు లక్షలకు మించి రుణం పొందిన వారు, రెండు లక్షలకు పైన ఉన్న అప్పు చెల్లిస్తేనే మాఫీ వర్తిస్తుందని నిబంధన పెట్టారు.

గత 10 సంవత్సరాలుగా బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడం వల్ల అసలుకు మించి వడ్డీలు పెరిగాయి. చాలామంది రైతులు రెండు లక్షలకు పైగా బాకీలు ఉన్నప్పటికీ గతంలో ప్రకటించిన 2014,2018 రుణమాఫీ పథకాలు వారికి వర్తించలేదు. అట్టి వారికి రుణం రెండు లక్షలకు పైగా ఉంది. వారు అప్పు చెల్లించగలిగిన స్థితిలో లేరు. ప్రస్తుతం వానాకాలం పంటలు వేయడం ప్రారంభించడంతో రైతుల పెట్టుబడికి ఇబ్బందులు పడుతున్నారు. జూన్%-% సెప్టెంబర్ మధ్య రెండు లక్షలకు పైగా ఉన్న అప్పు చెల్లించడం సాధ్యం కాదు. పిఎం కిసాన్ డేటాకు రుణమాఫీని జోడిరచడం వలన చాలా మంది రైతులు రుణమాఫీ అర్హత కోల్పోతారు. రాష్ట్రంలో 72లక్షల మంది రైతులు ఉన్నప్పటికీ బ్యాంకులు 43లక్షల మందికి మాత్రమే అప్పులిచ్చాయి. పిఎం కిసాన్ పథకం కింద 31 లక్షల మందికే వర్తింపజేశారు. అందువలన పిఎసం కిసాన్ డేటాను వర్తింపజేయడం వలన అర్హత కలిగిన వారు రుణమాఫీ పొందలేకపోతారు. 12.12.2018 నుండి 9.12.2023వరకు ప్రకటించిన రుణమాఫీని వర్తింపజేయడానికి కొన్ని బ్యాంకులు జనవరి2024 నుండి రుణాలను కొత్త రుణాలుగా రీ%-%షెడ్యూల్ చేశాయి. గతం నుండి బ్యాంకులు “బుక్ అడ్జెస్ట్‌మెంట్” ద్వారా రైతులకు రుణాలు పెంచుకుంటూ వస్తున్నాయి. అందువల్ల 9.12.2023 తర్వాత రీ%-%షెడ్యూల్ చేసిన రుణాలకు లేదా బుక్ అడ్జెస్ట్‌మెంట్ చేసిన రుణాలకు రుణమాఫీని వర్తింపజేయాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేస్తున్నది. ఇందుకు అనుగుణంగా జీవోను సవరించాలని వీరాంజనేయులు కోరారు.

# సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ చిత్ర పటానికి పాలాభిషేకం

**సంఘ భవన నిర్మాణానికి హామీ ఇచ్చిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**ఆర్ఎంపీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిక్షించడానికి జీవో విడుదల చేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్**



మిర్యాలగూడ, జులై 17,( ప్రజా జ్యోతి ): ఆర్ఎంపీలు ఎదుర్కొంటున్న సమస్యలుపరిష్కరించడానికి, ఆర్ఎంపీలకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వడానికి జీవో విడుదల చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో సంఘం ఈసీ మెంబర్ మునీర్, మండల అధ్యక్షుడు ద్రోణాచారి మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ సంఘాలను ఏకం చేసి ఆర్.ఎం.పి,పిఎంపీ సంఘాల ఉమ్మడి వేదిక ఏర్పరిచి నాయకత్వం వహిస్తున్న జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు రమేష్ కి, జన విజ్ఞాన కేంద్రం నాయకులు బ్రహ్మ రెడ్డికి, ముఖ్యంగా ప్రొఫెసర్ కోదండరామ్ కి, వీరి నాయకత్వంలో ఆర్ఎంపీల సమస్యలు పరిష్కరించి గుర్తింపు సాధించాలని లక్ష్యంతో కృషి చేసిన ఆర్ఎంపి పిఎంపి సంఘాల రాష్ట్ర నాయకులకు, అన్ని జిల్లాల నాయకులకు హృదయపూర్వక నమస్కారములు. గతంలో 420 జీవో విధివిధానాల రూపకల్పన కృషి చేసినట్లుగానే నాయకులందరూ ఇప్పుడు కృషి చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి సంఘం భవన నిర్మాణ కోసం సహకరించాలంటూ సంఘ సభ్యులు వినతిపత్రం అందజేయడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు హుస్సేన్,డివిజన్ కార్యదర్శి ఉబ్బని రవి, కూతుబుద్దీన్,మండల కార్యదర్శిలక్ష్మణ్, ధర్మాచారి, మంగ నాయక్, వేణు, శ్రీనివాస్, సైదులు,లింగయ్య, శ్రీనివాసరెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ గురై మృతి చెందిన పాడిఆవు



రాజాపేట, జూలై 17 (ప్రజా జ్యోతి ): రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన బందెల బాల్‌రాజ్ ఆనే రైతు ఆవు సోమవారం వ్యవసాయ బావి వద్ద ఆకస్మాత్తుగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కు తగిలి మరణించింది. ప్రమాదవశాత్తు మరణించిన ఆవును చూసిన రైతు బాలరాజు కంటతడి పెట్టుకున్నాడు. అవును 90 వేల రూపాయలకు రైతు బాలరాజు ఇటీవల కొనుగోలు చేశాడు. తెచ్చిన ఆవుతో కుటుంబ జీవనోపాధి మెరుగు పడుతుందని అనుకోగా జరిగిన సంఘటన వల్ల రైతు బాలరాజుకు తీవ్ర నష్టం జరిగిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందించాలని వారు కోరారు.

## ఘనంగా మొహరం వేడుకలో రమేష్



రాజాపేట జూలై 17 (ప్రజా జ్యోతి): రాజాపేట మండలంలో మొహరం పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం హిందూ ముస్లింలు కలిసి పీర్ల ఊరేగింపులో పాల్గొన్నారు. పలువురు దట్టీలు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సమీప బావులలో నిమజ్జనం చేశారు.



## హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీక మొహరం పీర్ల పండుగ

పెన్ పహాడ్ ప్రతినిధి జూలై 17(ప్రజా జ్యోతి): మండల పరిధిలో మొహరం సందర్భంగా అనంతారం గ్రామంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేకపూజలు నిర్వహించిన ముస్లిం మైనార్టీ అధ్యక్షులు పెన్ పహాడ్ మండలం పరిధిలో వివిధ గ్రామాల్లో హిందువులు ముస్లింలు కలిసి భక్తిశ్రద్ధలతో మొహరం వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. విభిన్న కుల,మతాల ఐకమత్యమే తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం ఈ సందర్భంగా అసైదుల హారతి కాళ్ల గజ్జల గమ్మతి అంటూ పాటల మధ్య పీర్లను గ్రామలోని పూరవీధులలో ఊరేగింపు నిర్వహించారు. .మండల పరిధిలోని అనంతారం గ్రామంలో మండల ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ మస్తాన్ పీర్ల వద్ద భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాచరిక వ్యవస్థ పునరుద్ధన%శీ%గా భావించిన మహమ్మద్ ప్రవక్త మనుమడు హాజరత్ ఇమామ్ హుస్సేన్ ప్రజలను చైతన్య వంతులను చేసి ప్రకటించడానికి సిద్ధపడ్డారని ఆయన గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో ముజావర్ సోను, లతీఫ్, చాందు మైబెల్లి,షఫీ సాజిద్, సైదులు,బాజీ,సొందు, సలీం సమీర్, యూసఫ్ ఆసిఫ్ జానీ బాబు జాన్ బి, రేష్మ,మై బా,బేగం తదితరులు పాల్గొన్నారు

## తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ సాయి దత్త ఆశ్రమంలో సామూహిక వ్రతములు



మిర్యాలగూడ, జులై 17,( ప్రజా జ్యోతి ): తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని బుధవారం మిర్యాలగూడ రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో సామూహిక సాయి సత్య వ్రతములు నిర్వహించారు. తెల్లవారుజామున 5 గంటలకు హారతితో ప్రారంభించి శ్రీ నాగ సాయి విగ్రహానికి పంచామృత అభిషేకములు జరిపారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని సామూహికంగా వ్రతములు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గుండా శ్రీనివాస్ ఆలయ కార్యదర్శులు నరేందర్, ఉపాధ్యక్షులు ప్రతాప్ మట్టయ్య,సోమన్న, జగన్నాధ రావు, జానకి రాముడు,రవి, నాగన్న,విక్రం, వెంకన్న, విజయ్ అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వేడుకల్లో జులుం చేసి డబ్బులు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు

**హిజ్రాలకు కౌన్సిలింగ్ ఇచ్చిన పట్టణ సీఐ రాము**

కోదాడ టౌన్ జులై 17( ప్రజా జ్యోతి ): శుభకార్యాల్లో, దుకాణ ప్రారంభోత్సవాల్లో జూలూమ్ చేసి డబ్బులు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోదాడ పట్టణ సీఐ రాము హిజ్రాలకు హెచ్చరించారు బుధవారం కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్ లో హిజ్రాలకు కౌన్సిలింగ్ ఇచ్చి మాట్లాడారు. ఇటీవల కాలంలో పలుచోట్ల హిజ్రాలు బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారని తమకు



ఫిర్యాదులు వచ్చాయని ఈ నైపద్యంలో హిజ్రాలకు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని మందలించారు. ఈ కార్యక్రమంలో పలువురు హిజ్రాలు పాల్గొన్నారు

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రత్యేక పూజలు

మిర్యాలగూడ, జులై 17,( ప్రజా జ్యోతి ): తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్అర్ ) పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యేకు అందజేశారు. ఆయన వెంట బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఉన్నారు.



# శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం

యాదగిరిగుట్టలియాదాద్రి భువనగిరి.. ప్రజా జ్యోతి ప్రతినిధి.

తేది: 17/07/2024 బుదవారం

శ్రీస్వామి వారి ఆదాయము

రూ:- 29,18,792 /-

శ్రీ స్వామి వారికి 1250 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు

కళ్యాణ కట్ట 62,500 /-

ప్రధాన బుకింగ్ 1,67,050 /-

కైంకర్యములు %అఱశ్రీశ్రీ /-

సుప్రభాతం 8100 /-

బ్రేక్ దర్శనం 2,21,400 /-

వ్రతాలు 1,41,500 /-

వాహన పూజలు 15,200 /-

%ఎఱూ% దర్శనం 3,11,550 /-

ప్రచారశాఖ 15,300 /-

పాతగుట్ట 18,940 /-

కొండపైకి వాహన ప్రవేశం4,00,000/-

యాదఋషి నిలయం 87,320 /-

సువర్ణ పుష్పార్చన 78,600 /-

శివాలయం 11,000 /-

శాశ్వత పూజలు 52,500 /-

పుష్కరిణ 1450 /-

ప్రసాదవిక్రయం 12,09,000/ -

లాకర్స్ 260 /-

లీగల్ లీజేస్ 9440 /-

అన్నదానం 1,07,682 /-



# ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

## మైసాసుర మద్దిని దేవాలయంలో భక్తుల రద్దీ

నాంపల్లి,జులై,17(ప్రజాజ్యోతి): తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా బుధవారం నాంపల్లి మండల కేంద్రంలో పలు దేవాలయాల్లో భక్తులు రద్దీతో కిటకిటలాడారు. మండలంలోని చిట్టెంపాడ్, తిరుమలగిరి,మల్లపురాజుపల్లి, నాంపల్లి పట్టణ గ్రామాల మధ్య పరిధిలో ధరణి రాయిణీ కొండ గుట్టపై వెలసిన మైసాసుర మద్దీని స్వామికి పూజారుల మధ్యన మంత్రోచ్ఛారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించినట్టు ఆలయ అర్చకులు తెలిపారు. కొండపై వెలసిన దేవుని పాదముద్రలు, కొండ మధ్యలో నిలిచిన దేవుడు, కొండపైన సెలయేరు దర్శించుకోవడానికి భక్తులు ఎత్తైన కొండ ఉన్నప్పటికీ భక్తులు భక్తిశ్రద్ధలతో మెట్లపై కాలినడకతో నడుచుకుంటూ వెళ్లి దర్శించుకున్నారు. దేవుని దర్శించుకున్న అనంతరం ఆశీర్వాదాలు పొందారు. భక్తులు కట్న కానుకలు సమర్పించి కాసేపు కొండపైన రద్దీగా సందడి చేశారు. దేవుని దర్శనముకై వివిధ గ్రామాల ప్రజలు కాలినడకతో భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక మొహర్రం

నాంపల్లి,జులై,17(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో వివిధ గ్రామాల్లో,నాంపల్లి పట్టణంలో స్థానిక మసీదుల దగ్గర బుధవారం పీర్ల ఊరేగింపు కార్యక్రమం ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. పీర్లను దప్పుల సప్పులతో ఊరేగిస్తూ ఇంటింటికి తిరుగుతూ కులాలకు, మతాలకు అతీతంగా వేడుకలు నిర్వహించారు. పీర్ల ఊరేగింపులో పలువులు వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. భక్తులు దేవుని ఆశీర్వాదాలు తీసుకొని, కట్న కానుకలు సమర్పించారు. ముస్లిం సోదరులు



మత సామరస్యానికి ప్రతీకగా మొహర్రం పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నిర్వాహకులు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎర్రబెల్లిలో వైద్య శిబిరం

## సీజనల్ వ్యాధులపై అవగాహన

నిడమనూరు, జూలై 17(ప్రజాజ్యోతి): మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో నిడమనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు గూర్చి గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల మూలంగా అస్వస్థతకు గురైన వారికి వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. అనంతరం ఏఎన్ఎం మంజుల మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీటి తొట్లను శుభ్రం చేయాలని నిల్వ ఉన్న నీటిని తీసివేసి ఉపయోగం లేని గావులను బోర్లించాలని సూచించారు.అనంతరం వీధులలో బ్లీచింగ్ పిచికారి చేయించి అనారోగ్యానికి గురైన వారి ఇండ్లకు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి లు జ్యోతి, మౌనిక, మంజుల, వెంకటరమణ, ఆశాలు విజయ, లక్ష్మి, సునీత, రేణుక, నాగమణి, నాగమ్మ, తదితరులు ,పాల్గొన్నారు.

## శ్రీ ఆదిమహా విష్ణు దేవాలయంలో

# ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు







చౌటుప్పల్ జులై 17 ( ప్రజా జ్యోతి ) ఆషాడం తొలి ఏకాదశి సందర్భంగా చౌటుప్పల్ మండలలోని దేవలమ్మ నాగారం గ్రామంలో ఉన్న శ్రీ ఆది మహా విష్ణు దేవాలయంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రెడ్డి రాజగోపాల్ రెడ్డి- లక్ష్మి దంపతులు, డీసీసీబీ ఛైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి లు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి, అర్చకులు శ్రీనివాస్ శర్మ ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికారు.అంతకు ముందు ఎమ్మెల్యే దంపతులకు ఛైర్మెన్ వరకాంతం జంగారెడ్డి శాలువాతో సత్కరించారు. అనంతరం పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో ఏకైక

ఎంతో పురాతనమైన చరిత్ర ఉన్న శ్రీ ఆది మహా విష్ణు దేవాలయం భక్తులకు కొంగు బంగారంగా విరాజల్లుతుందని చెప్పారు.శ్రీ ఆది మహా విష్ణు దేవాలయంను దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# బీసీ కుల గణన ప్రక్రియ ను కాలయాపన చేస్తున్న రాష్ట ప్రభుత్వం - బంటు వెంకటేశ్వర్లు



మిర్యాలగూడ, జులై 17,( ప్రజా జ్యోతి ): కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు విమర్శించారు. స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని, దానికి అనుగుణంగా అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోని బీసీల కులగణన ప్రారంభిస్తామని చెప్పిన కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్న దానికి సంబంధించినటువంటి విధివిధానాల అమలు చేయకుండా తాత్సారం చేస్తూ బీసీలను మోసం చేసే పని చేస్తుందని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే కులగణనకి సంబంధించిన కమిటీ వేసి దాని విధివిధానాల రూపొందించాలని బంటు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

# ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్‌ను సన్మానించిన ఆలకుంట్ల బాలకృష్ణ

నాగారం జూలై 17 ప్రజా జ్యోతి: తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన జరిపేట జైపాల్ ను నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన, ఐ ఎన్ టి యు సి మరియు వడ్డెర సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ బుధవారం ఆయనను హైదరాబాదులో కలిసి పూల బొకే అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హాయంలో వడ్డెరలకు గుర్తింపు లభించలేదని నేడు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి వడ్డెరలను గుర్తించి ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పదవిని కట్టబెట్టడం గర్వించదగ్గ విషయమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కి వడ్డెర సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు ఆలకుంట్ల కృష్ణ ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు గొలుసుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# రఘునాథపురంలో ఘనంగా తొలి ఏకాదశి నగర సంకీర్తన

రాజాపేట జూలై 17 (ప్రజా జ్యోతి ) : రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలో మర్కుకు శ్రీ శ్రీ శ్రీ యతివర భావానంద భారతి స్వామి వారి అనుగ్రహంతో శ్రీ విశ్వనాథ గురుదేవుల ఆశీస్సులతో అదరాసు శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో పాండురంగ ఆశ్రమం కేంద్రంగా శతకోటి హరే రామ నామ జప యజ్ఞం పురస్కరించుకొని గ్రామ గ్రామానికి జరుగుతున్న ఏకాదశి నగర సంకీర్తనలో భాగంగా రఘునాథపురం భగవత్ సేవ సమాజం శాఖ ఆధ్వర్యంలో బుధవారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పునస్కరించుకొని ప్రియ భగవత్ భక్తులందరూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి రామాలయం ప్రధాన వీధుల గుండా శివాలయం వరకు శివాలయం నుండి ప్రధాన వీధుల గుండా చిన్న గౌరాయపల్లి మీదుగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు అత్యంత వైభవముగా హరే రామ హరే కృష్ణ నామ మంత్రాన్ని జపిస్తూ నగర సంకీర్తన చేయడం జరిగింది భగవత్ భక్తులందరూ అధిక సంఖ్యలో నగర సంకీర్తనలో పాల్గొని అద్భుతంగా అంగరంగ వైభవముగా హరే రామ హరే కృష్ణ నామ మంత్రాన్ని జపిస్తూ నగర సంకీర్తన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిలక లక్ష్మీనారాయణ దంపతులు, వల్లకాటి బాబురావు, సామల భాస్కర్,కటకం సంతోష్, బొద్దుల వెంకటేశం, బింగి శివరాజ్ , ఉప్పల సిద్ధిలింగం,బింగి పాండురంగం, బల్ల గణేష్ , పాశికంటి ఉపేందర్, బింగి రమేష్, కటకం గణేష్,శ్రీమతి మాడూరి సునంద, బూరేల శ్రీవేణి,బిజ్జాల రమ్య ఉప్పల సంధ్యారాణి,బింగి గణేష్, భోగ శ్రీనివాస్, గొట్టిపాముల శ్రీనివాస్ ,సామల రమేష్,బిజ్జాల ఈశ్వర్, బల్ల నాగభూషణం, బొడ్డు పాండరి,అవధూత శ్రీను, మహేశ్వరం చంద్రమౌళి, బిజ్జాల నరసింహులు, చెట్లపల్లి శ్రీధర్,కటకం శ్రీనివాస్, రేగొండ వెంకటేశం, దుడుక బాలాజీ, బల్ల వివేక్, బెజగం ఆత్మలింగం, చేన్న బాల సిద్ధులు, ఉప్పల రమేష్, బూరెల శ్రీనివాస్, మద్ది లక్ష్మీనారాయణ,సామల గౌతమ్ కృష్ణ, లోక శ్రీనివాస్, చిప్ప సుదర్శన్, లోక వెంకటేశం, ఆడెపు శివ, కొండ సురేష్,గుజ్జ రామచంద్రం, భీమనపల్లి రమేష్, వెంగల్ దాస్ నాగేష్ లు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రాజాపేటలో పోటా పోటీగా
# మృతుల కుటుంబికులకు ముగ్గురు సాయం

## ఒకే పార్టీకి చెందిన వారు కావడంతో చర్చ





రాజాపేట, జూలై 17 (ప్రజా జ్యోతి ) మండల కేంద్రమైన రాజపేటలో ఒకే పార్టీ కాంగ్రెస్ లోని ముగ్గురు నాయకులు గ్రామ ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. గొంగిడి యువసేన పేరుతో సాయం చేస్తుండగా అసెంబ్లీ ఎన్నికల ముందు నుండి మానుకున్నారు. కాగా బిజెపి పార్టీ ప్రోత్సాహంతో జైశ్రీరామ్ ఫౌండేషన్ పేరుతో పలువురు సేవ సహాయ సహకారాలు కొనసాగిస్తున్నారు. ఇక మరో ముగ్గురు నాయకులు నమిల కేదారి, గౌటే లక్ష్మణ్, రేగు సిద్ధులు కూడా గ్రామస్తులకు అందుబాటులో ఉంటూ బియ్యం, డబ్బు లు సాయం చేస్తున్నారు. ఈ ముగ్గురు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ లో . స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి గెలిచేందుకు సేవ సహాయ సహకారాల మార్గాన్ని ఈ ముగ్గురు ఎంచుకున్నట్లు గ్రామంలో చర్చ ఉంది. పేద సామాన్య కుటుంబంలో ఎవరైనా మృతి చెందితే వెంటనే స్పందిస్తున్న ఈ ముగ్గురు మృతుల కుటుంబాలను పరామర్శించి ఈ 50 కిలోల చొప్పున బియ్యాన్ని అందించి మనోధైర్యాన్ని ఇస్తారు. లేక 5000 రూపాయలు నగదును బాధితుల కుటుంబాలకు అందజేస్తారు. ఈ సహాయ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఐదు సంవత్సరాల క్రితం నమిల కేదారి గౌడ్ భార్య నరసమ్మ సర్పంచి ఎన్నికల్లో పోటీ చేసినది.అనాటి నుండి నేటి వరకు గ్రామంలో సేవా సహాయ కార్యక్రమాలను కొనసాగిస్తూ వస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయం నుండి గౌటే లక్ష్మణ్ పద్మ దంపతులు గౌటే ఫౌండేషన్ పేరుతో ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఎన్నికల ముందు ఆయన తన అనుచర వర్గంతో టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవల టిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రేగు సిద్ధులు తన అనుచర వర్గంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈయన కూడా అసెంబ్లీ ఎన్నికల తర్వాత క్యాడర్ మరింత పెంచుకునేందుకు 50 కిలోల బియ్యంను బాధిత కుటుంబాలకు అందిస్తూ పరామర్శిస్తున్నారు. ఇలా ముగ్గురు వ్యక్తులు మా కుటుంబ సభ్యులు అనుచర వర్గంతో కలిసి రాజపేట పట్టణ కేంద్రంలోని ప్రజలకు జోరుగా సేవలందిస్తున్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో సదరు ముగ్గురు వ్యక్తులు నమిల కేదారి గౌడ్, గౌటే లక్ష్మణ్, రేగు సిద్ధులు కాంగ్రెస్ పార్టీ కి సంబంధంలేని వారే. రాష్ట్ర, జిల్లా, మండలంలోని రాజకీయ పరిస్థితులు, వారి ఆలోచనల మేరకు ప్రస్తుతం ముగ్గురు నాయకులు అధికార కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. దీంతో మండలం, రాజపేట పట్టణంలోని అన్ని పార్టీల నాయకులు ఈ ముగ్గురి సేవలపై ప్రశంసలు కురిపిస్తూ, అభినందిస్తూ చర్చిస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతు తో తాము ముఖ్యంగా సర్పంచ్ లేక ఎంపీటీసీ కావాలని గ్రామంలో పార్టీ మరింత బలోపేతానికి కూడా కృషి చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికార టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డిపై రికార్డు స్థాయిలో 50వేల మెజారిటీతో ఆలేరు అసెంబ్లీ చరిత్రలో నిలిచేలా కాంగ్రెస్ పార్టీ టికెట్ మొదటి జాబితాలోనే సంపాదించి, ఎమ్మెల్యేగా గెలిచిన బీర్ల ఐలయ్య మొదటిసారి ఎమ్మెల్యేగా గెలుపొందడానికి, ప్రభుత్వ విప్ కు ప్రధాన కారణం బీర్ల ఐలయ్య చేసిన సేవా కార్యక్రమాలేనని యోచిస్తూ ఈ ముగ్గురు కూడా అదే బాటలో నడుస్తున్నారు. అధికార పార్టీ, బీర్ల ఐలయ్య, ఎంపీ ఎమ్మెల్సీ ల మద్దతు తమ సేవలతో కాంగ్రెస్ పార్టీ టికెట్ తో సులువుగా సర్పంచ్ లేక ఎంపీటీసీగా గెలిచే అవకాశాలుంటాయని ధీమాగా ఉన్నారు. తమకు అధికార పార్టీ టికెట్టు లభిస్తే ప్రజా ప్రతినిధిగా గెలిచినట్టేనని అభిప్రాయానికి వచ్చారు. ఇది ఏమైనా వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ముగ్గురు అధికార పార్టీ టికెట్ను ఆశిస్తుండగా అంతకంటే ముందు వరుసలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిన రాజాపేటకు చెందిన నమిల మహేందర్ గౌడ్ ప్రజా ప్రతినిధి పోటీ చేసేందుకు రేసులో ఉన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన ముగ్గురికి అధికార పార్టీ మద్దతు టికెట్టు లభించదని పార్టీని నమ్ముకుని అనేక కష్టనష్టాలు పడ్డ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ కు మాత్రమే పార్టీ టికెట్టు అధిష్టానం ఇస్తారని కొందరు గట్టిగా వాదిస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు నలుగురికి పరీక్ష కానుండగా అధికార కాంగ్రెస్ పార్టీకి విరితో తలనొప్పి తేనుంది.

# పెన్ పహాడ్ మండల వాసి పిడిఎస్ బియ్యం తరలింపు

పెన్ పహాడ్ ప్రతినిధి జులై 17 (ప్రజా జ్యోతి): పెన్ పహాడ్ మండల పరిధిలోని నాగులపాడు అన్నారం గ్రామావాసి పిండి పోలు పర్వతాలు పిడిఎఫ్ బియ్యం తరలిస్తుండగా బుధవారం ఉదయం ఐదుగంటల సమయంలో మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామం వద్ద పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా మిర్యాలగూడెం నుండి ఆంధ్ర వైపుకు వెళుతున్న టాటా ఏసీ వాహనం గూడ్స్ వాహనం నెం టీఎస్08 డిపి టి ఆర్ 5888 ఈ వాహనం నిండా తెల్ల బస్తాలు నింపిన పిడిఎఫ్ బియ్యం వాహనంపై ప్లాస్టిక్ పట్టా టార్బల్ కప్పి ఉండటంతో అనుమానం వచ్చి వాహనాన్ని ఆపుటకు ప్రయత్నించగా పోలీసు వారిని చూసి ఆపకుండా పారిపోతుండగా వెంబడించి కొద్ది దూరంలో పట్టుకొని వాహనం తనిఖీ చేయగా అందులో 60 తెల్ల బస్తాలలో సుమారు 30 క్వింటాల వరకు పిడిఎస్ బియ్యం కలిగి ఉన్నాయి డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని విచారించగా పెన్ పహాడ్ మండలం లోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన పిండి పోలు పర్వతాలు పిడిఎస్ బియ్యం లోడ్ చేసి పంపించినాడని వాహనం డ్రైవరు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రాలో నరసింహారావు అను వ్యాపారి వద్ద అన్లోడ్ చేయుటకు పంపిస్తే వెళు తున్నామని తెలిపినారు ఇట్టి అక్రమ పిడిఎస్ బియ్యం లోడును వాహన డ్రైవర్ కార్తీక్, వాహనంలో ఉన్న మరో వ్యక్తి గోపి, వాహన యజమాని పర్వతాలు, బియ్యం కొనుగోలు చేయు నరసింహారావు అను నలుగురిపై మిర్యాలగూడ పోలీసులు కేసు నమోదు చేయడం జరిగింది.



# ఉచిత శిక్షణ ఇస్తామని ప్రకటించడం హర్షనీయం

## సూర్యాపేట జిల్లా ఆర్ఎంపీ,పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్.




సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 17(ప్రజాజ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీ,పీఎంపీలను గుర్తించి వారికి ఉచిత శిక్షణ ఇస్తామని ప్రకటించడం హర్షనీయమని ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల లక్ష్మీ నరసయ్య అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,దామోదర్ రాజనర్సింహ,ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి,మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆర్ఎంపీలకు,పీఎంపీలకు ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు సర్టిఫికెట్లను కూడా అందజేయాలని కోరారు.మారుమూల ప్రాంతాల్లో,గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్యం అందించడంలో ఆర్ఎంపీలు పీఎంపీలు ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీల,ను పీఎంపీలను ఆదుకొని అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఎన్నో సంవత్సరాలుగా ఆర్ఎంపీలు పీఎంపీలు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించేలా కార్యచరణ రూపొందించాలని విజ్ఞప్తి చేశారు.గతంలో కాంగ్రెస్ పాలనలో మాజీ సీఎం,దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆర్ఎంపీ, పీఎంపీలను గుర్తించి అభివృద్ధికి సహకరించారని,తిరిగి మరలా 10 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వమే తమను గుర్తించిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి రాజేందర్,సంఘం జిల్లా సహా అధ్యక్షుడు ఎస్ కె రెహమతుల్లా,వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ డాంగే గౌడ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ జెర్రిపోతుల లక్ష్మణ్,మీడియా కోఆర్డినేటర్ గోకంటి రాజబాబు రెడ్డి, సూర్యాపేట జోనల్ అధ్యక్షుడు కుమ్మరి వెంకన్న,తుంగతుర్తి జోనల్ అధ్యక్షుడు ఎస్.కె నాగుల్ మీరా,కోదాడ డివిజన్ కన్వీనర్ నాగరాజు,జిల్లా ఉపాధ్యక్షుడు భువనగిరి లక్ష్మణ్ నాయుడు,హుజూర్ నగర్ డివిజన్ కన్వీనర్ మరికంటి శ్రీనివాస్,వివిధ మండలాల అధ్యక్షులు,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత త్యాగానికి ప్రతీక మొహర్రం : ఇంజ



రాజాపేట జూలై 17 (ప్రజా జ్యోతి): తెలంగాణ సాంప్రదాయాలను, మత సామరస్యతను చాటి చెప్పే పండుగ, సమాజ శాంతి కోసం ప్రాణ త్యాగం చేసిన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ, జరుపుకునే పండుగ మొహర్రం అని ఎం. ఈ. ఎఫ్. యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్, ఇంజ మహేష్ మాదిగ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం కాల్వపల్లి గ్రామంలో బుధవారం కుటుంబ సభ్యులతో పీరీలకు, దట్టికట్టి ముక్కులు చెల్లించుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు, మొహరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ముస్లిం మత పెద్దలు, ఎండి యాకోబ్,ఎండి అన్వర్, అన్ని దళిత సంఘాల, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ సంబరాలకు రైతులు హాజరు కావాలి

## బత్తుల ఉషయ్య



నార్కట్ పల్లి జూలై 17( ప్రజా జ్యోతి) రైతు వేదికలో రుణమాఫీ సంబరాలకు ప్రతి గ్రామం నుండి రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష లోపు రుణమాఫీని సాయంత్రం మూడు గంటల కు విడుదల చేసి రైతు వేదికలో లబ్ధిదారులతో ముఖాముఖిగా పాల్గొని మాట్లాడనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన సాగుతుందని అన్నారు. గత ప్రభుత్వం రెండు పర్యాయాలు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన విడతల వారీగా ఒక పోవడంతో వడ్డీ మాఫీ అమలు కార్యక్రమం గా మిగిలి పోయిందన్నారు. గత ప్రభుత్వంలో వైపరీత్యాలకు చీడపురుగులతో పంట నష్టపోయిన రైతులను ఆదుకున్న దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమానికి నార్కట్ పల్లి మండలాల, మరియు గ్రామాల పరిసర ప్రాంత ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి



మిర్యాలగూడ, జులై 17,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో బుధవారం చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు టూ టౌన్ సిఐపి నాగార్జున తెలిపారు. సుమారు 40 సంవత్సరాలు వయసు ఉన్న మృతుడు కొంతకాలంగా మిర్యాలగూడ బస్టాండ్, ఫ్లైఓవర్, ప్రకాష్ నగర్ తదితర ప్రాంతాల్లో భిక్షాటన చేస్తూ ఉండేవాడని తెలిపారు. మంగళవారం రోజు తీవ్ర అస్వస్థ కు గురి కావడంతో 108 లో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృత్యువాత పడినట్లు తెలిపారు. మృతుని వివరాలు, రెండో పట్టణ పోలీసులకు సమాచారం అందించాలని సిఐ నాగార్జున కోరారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే వ్యాధులను అరికట్టవచ్చు



**వైద్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అడ్మినిస్ట్రేటివ్ అధికారి డా:పెండెం వెంకటరమణ**

మునగాల జులై 17 (ప్రజా జ్యోతి): భారీ వర్షాలు కురుస్తున్నందువల్ల సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అడ్మినిస్ట్రేటివ్ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు , సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేస్తున్నట్లు , ప్రజలలో దోమకాటు ద్వారా వచ్చే వ్యాధుల పట్ల చైతన్యం చేస్తున్నట్లు తెలియజేశారు. కీటక జనిత వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందువల్ల అన్ని శాఖల సమన్వయంతో పారిశుధ్యం మెరుగు కొరకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఇందులో భాగంగా జిల్లా స్థాయిలో , మండల స్థాయిలో , గ్రామస్థాయిలో ఉన్న అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నట్లు తెలియజేశారు. మునగాల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేపాల పరిధిలోని తాడువాయి గ్రామంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. గత అయిదు రోజులుగా వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్యాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జ్వరపీడితులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు . అనంతరం గ్రామంలో పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. వారు మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగు కొరకు అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలని , ఇంటి పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత పాటించాలని దీనివల్ల దోమల నివారణ చర్యలు తీసుకోవచ్చని తెలియజేశారు. వైద్య సిబ్బంది ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని ఆదేశించారు. యాంటీ లార్వా స్ప్రేయింగ్ యాక్టివిటీ నిరంతరం కొనసాగుతుందని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించాలని వారికి తెలిపారు. మురుగు నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి ఎప్పటికప్పుడు ఆయిల్ బాల్స్ తయారుచేసి వాటిలో వేసే విధంగా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జ్వర పీడితులకు మెరుగైన చికిత్స అవసరమైతే సూర్యాపేట లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వైద్యం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీజనల్ జ్వరాలు పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎవరికైనా జ్వరానికి సంబంధించిన వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కీటక జనిత వ్యాధుల నివారణ డివిజన్ అధికారి ఎం సుదర్శన్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేపాల వైద్యాధికారి డాక్టర్ శ్రీశైలం, పల్లె దవఖాన వైద్యాధికారి వైష్ణవి, పబ్లిక్ హెల్త్ నర్స్ శారద హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్,ఆరోగ్య కార్యకర్తలు లింగం రామకృష్ణ లింగయ్య,సుచరిత మమత ,ఆశా కార్యకర్తలు కలమ్మ, మయూరి పాల్గొన్నారు.



## మొహరం పండుగకు ఐదువేల ఆర్థిక సాయం

పెన్ పహాడ్ ప్రతినిధి జూలై 17(ప్రజా జ్యోతి): పెన్ పహాడ్ మండల పరిధిలోని గుడెపుకుంట తండాలో పీర్ల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు.పీర్ల ఊరేగింపులో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సుశీల పాండు దంపతులు ఐదువేల రూపాయలు పీర్ల పండుగకు విరాళం అందజేశారు. అంగరంగ వైభవంగా పీర్లను ఎత్తుకొని ఇంటింటికి తిరగడంతో భక్తులు దట్టీలు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు.తరతరాల నుండి గిరిజనులు పీర్ల పండుగను జరుపుకుంటు న్నారు. ఊరిలో ఉన్న ప్రతి కుటుంబం కుల మతాలకు అతీతంగా తూచ తప్పకుండా చాలా గొప్పగా ఈ పండగను జరుపుకొవడం విశేషం, అయితే ఈ సారి పండుగ ఇంకా గొప్పగా చేయాలని ప్రభుత్వ ఉపాధ్యాయురాలు భూక్యా సుశీల పాండు 5016/- రూ. విరాళం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్ , వల్య, సైదా, భిక్కు, సాయికిరణ్ గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**చౌగాని సీతారాములు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లుగీతా కార్మిక సంఘం**

చిట్యాల జులై 17(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా చిట్యాల మండల కమిటీ సమావేశం సంగం మండల అధ్యక్షులు మామిడి హనుమంతు అధ్యక్షతన చిట్యాల లోని మేకల లింగయ్య భవనంలో జరిగినది. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగని సీతారాములు మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కల్లుగీతా కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ



అధికారంలోకి వచ్చి 7 నెలలు పూర్తవుతున్న ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని ఆవేదన వెలిబుచ్చారు ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ మాత్యులు గౌరవనీయులుజూపల్లి కృష్ణారావు చొరవ తీసుకొని సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలని వారు అన్నారు సొసైటీలో టిఎఫ్టి లలో సభ్యత్వం కలిగిన ప్రతి కల్లుగీతా కార్మికుడికి కాటమయ్య కవచాలను అందించాలని వారు కోరారు అదేవిధంగా ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా నెలలోపు అందించాలని కోరారు మెడికల్ బోర్డు నిబంధన ఎత్తివేయాలన్నారు. సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు భామన గుండ్ల హత్యలు గారు మాట్లాడుతూ గీత కార్మికుల సంక్షేమానికి కేటాయించిన మీరా కేపును టూరిజం డిపార్టెంట్కు అప్పగించడం సరికాదన్నారు నల్లగొండ జిల్లా కేంద్రంలో నేర తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సంఘం మండల కార్యదర్శి గుణగంటి కృష్ణ, సంఘం మండల కమిటీ సభ్యులు గుణగంటి భిక్షపతి, కొత్తపల్లి శ్రీధర్, పాలెం సత్తయ్య, బూరుగు శ్రీను, గుండాల యాదయ్య, బియ్యపు అంజయ్య, పంతంగి వెంకన్న, కాసుల సత్య నారాయణ, రేగట్ల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ నాలుగు విభాగాల నూతన కమిటీల ప్రమాణ స్వీకారం



మిర్యాలగూడ, జులై 17,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని విఘ్నేశ్వర ఎస్టేట్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ తరుణ, భాస్కర,చైతన్య జన సేవా సంఘం దివ్యాంగ, వనిత డైమండ్ క్లబ్ ల నూతన కమిటీ ల ప్రమాణ స్వీకారం బుధవారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీఎంజేఎఫ్ లయన్ మోహన్ రావు తీగల, పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ ఇన్స్టాలేషన్ ఆఫీసర్ గా పిఎంజెఎఫ్ లయన్ డిస్ట్రిక్ వైస్ గవర్నర్ కెవి ప్రసాద్, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కెవెన్ ప్రసాద్ శివశంకర్ రావు, సింహాద్రి డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ పీఎంజేఎఫ్ లయన్ మురళీధర్రెడ్డి ఇన్స్టాలేషన్ చైర్ పర్సన్ గా ఎంజెఎఫ్ లయన్ మురహరి ఏచూరి, ఇన్స్టాలేషన్ కో చైర్ పర్సన్ గా ఎంజెఎఫ్ లయన్ భాగ్యలక్ష్మి ఏచూరి జ్యోతి ప్రజ్వలనతో నాలుగు క్లబ్బుల నూతన సభ్యులను స్టేజీ వద్దకు ఆహ్వానించి లయన్స్ క్లబ్ నూతన సభ్యుల బాధ్యతల గురించి వివరించారు.నూతన సభ్యులు, క్లబ్ పిఎస్టిల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ తరుణ ప్రెసిడెంట్ క్యామ వెంకటేశం, సెక్రటరీ సామ శ్రీనివాస్, ట్రెజరర్ పి సురేందర్రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ భాస్కర క్లబ్ ప్రెసిడెంట్ కె.రామి రెడ్డి,సెక్రటరీ బి.ఆనంద్ కుమార్, ట్రెజరర్ పింకి శర్మ, సిజెఎస్ఎస్ దివ్యాంగ ప్రెసిడెంట్ సింగు రాంబాబు, సెక్రటరీ గట్టు వెంకటేశ్వర్లు, ట్రెజరర్ శంకర్రెడ్డి, వనిత డైమండ్ ప్రెసిడెంట్ మాశెట్టి గీత సెక్రెటరీ, ఉప్పల సవిత, ట్రెజరర్ టి.సుజాత ప్రమాణ స్వీకారం చేశారు. సర్వీస్ ప్రోగ్రాంలో భాగంగా పేద మహిళలకు దుప్పట్లను పంపిణీ చేశారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కార్యవర్గాలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పీఎంజేఎఫ్ లయన్ సతీష్ కుమార్, కోడె జిఎల్టి కోఆర్డినేటర్ లయన్ ప్రభాకర్రెడ్డి చల్లా, జోన్ చైర్ పర్సన్ ఎంజెఎఫ్ లయన్ శ్రీనివాస్ మాశెట్టి డైమండ్, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ సుందరి నాగయ్య, సాదినేని శ్రీనివాస్రావు, బిక్కుమల్ల కిరణ్ కుమార్, కోల సైదులు, మాశెట్టి దివ్యశ్రీ, సామ సంతోషి, ముత్త మానస, కర్నాటి రమేష్, యసంగండ్ల లింగయ్య, డాక్టర్ జె.రాజు, బియం.నాయుడు, కోల జయ, చందోలు వెంకటరమణ, మందాలపు బాలమణి పాల్గొన్నారు.

## బేతవోలు రోడ్డులో గొలుసు లాకెళ్లిన దుండగులు



చిలుకూరు జులై 17 (ప్రజా జ్యోతి) : చిలుకూరు మండలంలోని బేతవోలు రోడ్డులో పోలేని గూడెం వెళ్లే రహదారి వెంట పొలం పనులకు వెళు తున్న మహిళ మెడలో నుంచి గుర్తు తెలియని వ్యక్తులు గొలుసు లాక్కెళ్ళారు. బేతాళకు చెందిన చంద్రమ్మ భర్త కూతురితో కలిసి పొలం పనులకు వెళ్ళింది. రోడ్డుపై నిల్చుని ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి గొలుసు లాకెళ్ళారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, ఎస్సై సురభి రాంబాబు విచారణ చేపట్టారు.



## మిర్యాలగూడ నియోజకవర్గం ముదిరాజ్ మహాసభ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

మిర్యాలగూడ, జులై 17,(ప్రజాజ్యోతి ) :ముదిరాజ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ముత్యాలమ్మ వీధిలో ముదిరాజ్ మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ మిర్యాలగూడ నియోజక వర్గ ఇన్చార్జ్ అవధారావు మురళి మాట్లాడుతూతెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి డిప్యూటీ ఛైర్మెన్ బండా ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు మండల తహసిల్దార్లకు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమ పోస్టర్లు ఆవిష్కరించారించామన్నారు.

ఎన్నికల ముందుముదిరాజులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అభయహస్తం హామీలో భాగమైన ముదిరాజ్ బిసి–డి నుండి బీసీ–ఏకు మార్పు వెంటనే చేపట్టాలని,జిఓ 15 ను వెంటనే అమలు చేయాలని,

ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులు మంజూరు చేయాలని, చెరువులు, కుంటలపై ముదిరాజు లకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ చట్టం చేయాలని, మత్స్యకారుల అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా 75% సబ్సిడీతో రుణాలు మంజూరు చేయటకు 1000 కోట్లు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆర్గనైజర్ సెక్రెటరీ కోలా సైదులు, ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మెరుగు రోశయ్య ముదిరాజ్, మాజీ వైస్ చైర్మన్ బంటు సైదులు ముదిరాజ్, డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీను ముదిరాజు, కోల రామస్వామి, ముదిరాజ్, గుడిసె దుర్గప్రసాద్ ముదిరాజ్, కోల వెంకన్న ముదిరాజు, కోల శ్రీను ముదిరాజు, నక్క శేఖర్ ముదిరాజ్, కొంక శ్రీను ముదిరాజ్, బంటు రమేష్ ముదిరాజ్ యువ నాయకులు పాల్గొన్నారు

# విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదివితే విజయాలు సాధిస్తారు

## ఎన్ ఆర్ ఎస్ కాలేజ్ పేరెంట్స్ మీట్ లో కోదాడ డీ.ఎస్.పీ శ్రీధర్ రెడ్డి.





మునగాల జులై 17 (ప్రజా జ్యోతి): విద్యార్థి జీవితంలో కీలక దశ అయిన ఇంటర్మీడియట్ దశలో విద్యార్థులు క్రమశిక్షణ తో వుండి మంచి ప్రవర్తనను అలవర్చుకోవాలని, అలాంటి విద్యార్థులు తమ జీవితంలో విజేతలు గా నిలబడతారని కోదాడ డీ ఎస్ పీ మామిళ్ళ శ్రీధర్ రెడ్డి అన్నారు. మునగాల మండల పరిధిలోని ఆకుపాముల లో గల ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజీ లో బుధవారం విద్యార్థులు, వారి తల్లిదండ్రుల తో పలు అంశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీ ఎస్ పీ మాట్లాడుతూ విద్యార్థులు సరదా కోసమో, ఉత్సాహం కోసం దురలవాట్లు బారిన పడే అవకాశం వుందని,అలాంటి వాటి పట్ల అప్రమత్తత తో వ్యవహరించాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి తప్ప ఆడంబరాలు కోసం విలాసాలకు అలవాటు చేయవద్దని సూచించారు. ప్రస్తుతం విద్యార్థులు మొబైల్ ఫోన్ల వల్ల విద్యార్థులు ఎక్కువగా చెడు మార్గం పడుతున్నారని, విద్యార్థులకు మొబైల్ ఫోన్ వినియోగం అవసరమైన వరకు అనుమతించాలన్నారు. అదే విధంగా విద్యార్థులకు వారి అవసరాలకు తగిన డబ్బు మాత్రమే అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రస్తుతం గంజాయి, డ్రగ్స్ వినియోగంలో విద్యార్థులు ఎక్కువగా వుంటున్నారని, దీనివల్ల విద్యార్థుల చదువే కాక జీవితాలు కూడా నాశనం అవుతాయన్నారు. గంజాయి, డ్రగ్స్ రవాణా, అమ్మకాలు,వినియోగం పై రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటున్నదని ఆయన తెలిపారు. కాలేజ్ యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు విద్యార్థుల ప్రవర్తనను గమనించాలన్నారు. విద్యార్థులకు పోలీసు శాఖ, రవాణా శాఖ నిబంధనలు తెలియపరచి వాటిని పాటించే విధంగా చూడాలన్నారు. ఎన్ ఆర్ ఎస్ కాలేజీ చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి మాట్లాడుతూ కాలేజ్ నిర్వహణలో భాగంగా విద్యార్థుల క్రమశిక్షణ కు తాము అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. క్రమశిక్షణ తో విద్యార్థులకు మంచి బోధన అందిస్తున్నామని, ప్రతి విద్యార్థి పై సునిశితంగా దృష్టి పెట్టి వారు మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి, ప్రిన్సిపల్ వేణుగోపాల రావు, వైస్ ప్రిన్సిపల్ జీ వీ, పలువురు అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

### సామాజిక కార్యకర్త గంధం సైదులు

మునగాల జూలై 17 (ప్రజా జ్యోతి):- వర్షాకాలం ప్రారంభమై సీజనల్ వ్యాధులు వస్తున్నందున ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు గురువారం ఒక ప్రకటనలో మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు గ్రామాలలోని పలు వీధుల్లో గుంతలు పడి మురికి నీరు నిల్వ ఉన్నా, డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రం శుభ్రం చేయకపోయినా సమస్యను ఎప్పటికప్పుడు ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంది. వాటర్ ట్యాంకుల్లో గ్రామపంచాయతీ సిబ్బంది తరచూ క్లోరినేషన్ చేసే విధంగా చూడాల్సి ఉంది. సమస్యలను మొదట గ్రామస్థాయి నుంచి మండల స్థాయి ఆ తర్వాత జిల్లా స్థాయి ఆఫీసర్ల దృష్టికి, ప్రజాప్రతినిధుల దృష్టికి సమస్యను తీసుకెళ్తే పరిష్కార మార్గం కలుగుతుందని చెప్పారు. ముఖ్యంగా ఇళ్లలో వాహనాల టైర్లు, ట్యూబ్లు, పిచ్చి మొక్కలపై నీరు నిలవడం వల్ల వివిధ రకాల రోగాలకు నిలయమైన దోమలు పెరుగుతాయని చెప్పారు. జ్వరాలు రాగానే వీధులు బాగా లేవని ఆఫీసర్లు పనిచేయడం లేదని చెప్పకుండా సమస్యను ఎప్పటికప్పుడు ఆఫీసర్ల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకునే విధంగా ఒత్తిడి తీసుకొచ్చే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. ఆఫీసర్లు కూడా సమస్య వచ్చినప్పుడు కాకుండా ప్రతిరోజు పారిశుద్ధ్య నివారణపై చర్య తీసుకోవాలని కోరుతున్నాను.



## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రేషన్ బియ్యాన్ని పట్టుకున్న పెద్దవూర ఎస్సై పి. వీరబాబు

పెద్దవూర జులై 17 (ప్రజా జ్యోతి)మండల కేంద్రంలోని,తుంగతుర్తి గ్రామంలో కొంతమంది వ్యక్తులు అక్రమంగా పిడిఎస్ రేషన్ బియ్యంని తరలిస్తున్నారని తెలిపిన సమాచారం మేరకు పెద్దవూర ఎస్ఐ పి.వీరబాబు సిబ్బందితో యుక్తంగా వెళ్లి తుంగతుర్తి గ్రామంలోని తెలకపల్లి సాంబశివ,అను అతని ఇంటి యందు ఎంక్వయిరీ చేయగా సుమారు 7 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ఉన్నదని తెలుసుకొని వెళ్లి .ఇట్టి బియ్యంను అదే గ్రామానికి చెందిన ఈసరం,ఏడుకొండలు, వంగూరి నరేందర్, ఈసరం,ఈదయ్య , దుగ్యాల సైదులు, వెంకటకృష్ణ ఇంకొంతమంది కలిసి అట్టి బియ్యంను మరో ముగ్గురు వ్యక్తులకు అధిక ధరలకు అమ్ముటకు కాను సాంబశివ ఇంటిలో జమ చేసినారని తెలిసింది. ప్రభుత్వం ద్వారా సరఫరా చేయబడుతున్న పిడిఎస్ బియ్యంను అమ్మటం కానీ కొనటం గాని చట్ట ప్రకారం నేరం. ఇట్టి వ్యక్తులు చట్టవిరుద్ధంగా పిడిఎస్ బియ్యంని అధిక ధరలకు అమ్ముతున్నారుతెలుసుకొని వారిపై కేసు నమోదు చేసుకుని బియ్యం ను స్వాధీనం చేసుకొని గోదా%శీ%కు తరలించనైనది.ఎవరైనా వ్యక్తులు పిడిఎస్ బియ్యంని అమ్మడం గాని కొనడం గాని చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని పెద్దవూర ఎస్ఐ పి.వీరబాబు,తెలిపినారు.

## త్యాగానికి ప్రతీక మెహరం(పీర్లు పండగ)

మునగాల జులై 17(ప్రజా జ్యోతి ) : మునగాల మండలం బరాకతి గూడెం గ్రామంలో బుధవారం పీర్ల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పీర్లను డప్పులతో ఊరేగిస్తూ ఇంటింటికి కులాలకు, మతాలకు అతీతంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు , గ్రామ పెద్దలు, యువకులు మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## 6 వార్డు ఏ ఆర్ నగర్ వాస్తవ్యుడు వెంకన్న గౌడ్ కుటుంబ సభ్యులకు మంత్రి కె.వి.ఆర్ 10.000 ఆర్థిక సహాయం

నల్లగొండ జూలై 17, ( ప్రజా జ్యోతి ): నల్లగొండ 6వ వార్డు ఎ.ఆర్.నగర్ వాస్తవ్యుడు వెంకన్న గౌడ్ గతవారం మరణించడం జరిగింది. అతని కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలిసి రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మానవతా దృక్పదంతో దశదినకర్మ కార్యక్రమానికి సహాయంగా రూ.10,000/-లు అందజేయమని మున్సిపల్ చైర్ పర్సన్ బుర్రి శ్రీనివాస రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీ కర్నాటి కరుణాకర్ రెడ్డి ని ఆదేశించడంతో బుధవారం దివంగత వెంకన్న గౌడ్ కుమారుడు నిఖిల్ కు అందజేయడం జరిగింది.

# మత సామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ

## దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



కొండమల్లేపల్లి జులై 17 ప్రజా జ్యోతి: మత సామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు .బుధవారం కొండమల్లెపల్లి మండలం గుమ్మడవెల్లి గ్రామంలో పీర్ల పండుగ సందర్భంగా రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులు ముస్లింలు కలిసి జరుపుకునే ఏకైక పండుగ అని, అదే స్ఫూర్తితో ప్రజలందరూ సోదర భావంతో మెలగాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,మాజీ సర్పంచ్ లింగం యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు పంగ లాలయ్య, యువజన విభాగం మండల అధ్యక్షులు రమావత్ తులసీరామ్, ఇస్మాయిల్, కోటేష్, వాడత్య బాలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మొహర్రం వేడుకలు

నల్లగొండ జులై 17, (ప్రజా జ్యోతి): నల్లగొండ పట్టణం ఓల్డ్ సిటీ లో జరిగిన మొహర్రం వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ లు పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ లు ఇంతియాజ్ , సమద్ , మాజి కౌన్సిలర్ సట్టు శంకర్ , ఇంతియాజ్ 12 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మామిడి కార్తీక్ , హన్ను , మరియు తదితరులు పాల్గొన్నారు

